జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 25 మార్చి 2026 పేజీలు : 14







2 లో..

### టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలి

## మారుమూల గిరిజన ప్రాంతమైన
# పొగిల్ల సందర్శన

చందంపేట మండలం, పొగిల్ల, కంబాలపల్లి భూ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

ఏప్రిల్ 15 నుండి పొగిల్ల భూముల సర్వేకు ప్రత్యేక సర్వే బృందాల ఏర్పాటు

జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్గొండ మార్చి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా, చందంపేట మండలం, పొగిల్ల, కంబాలపల్లిల లో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులతో కలిసి పొగిల్ల, కంబాలపల్లి గ్రామాలను సందర్శించారు. ముందుగా గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్లు, గ్రామ సమస్యలను గ్రామస్తుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాల ను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. వంటగదిని, పాఠశాలలో సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం, తదితర వివరాలను పరిశీలించడమే కాకుండా, తనిఖీ చేశారు. అసంపూర్తిగా ఉన్న పాఠశాల తరగతిగదితోపాటు, తాగునీరు,కిచెన్ ఇతర పనులన్నింటిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీతో తీర్మానం చేయించి అంచనాలు పంపించి పనులు చేపట్టి పూర్తి చేయించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఎలా చదువుతున్నారని.....? విద్యార్థులను ప్రశ్నించడమే కాకుండా, యూనిఫామ్ వేసుకోవాలని చెప్పి విద్యార్థులతో తెలుగు శతకాలు, పద్యాలు చదివించారు. విద్యార్థులు మధ్యలో బడిమాని వేయకుండా చూడాలని, ఉపాధ్యాయులు రెగ్యులర్ గా పాఠశాలకు వచ్చేలా

...మిగతా 7లో




2 లో..

### సాగర్ ఎస్పీఎఫ్ రక్తదాన శిబిరం ఏర్పాటు

## ప్రకృతి సంబంధిత వ్యవసాయ
# ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవాలి

**జిల్లా అదనప కలెక్టర్ వై అశోక్ రెడ్డి**



2 లో..

# ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రకంపనలు రేపుతున్న డిలిమిటేషన్

13 లో..

# టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలి

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 24(ప్రజాజ్యోతి):క్షయ వ్యాధిని జిల్లా నుంచి పూర్తిగా నిర్మూలించి టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు.ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో క్షయ వ్యాధి నిర్మూలనపై గాంధీ పార్క్ నుండి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ,సామాజిక వ్యాప్తి జరగకుండా ఉండేందుకు



ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తిస్థాయి నిర్ధారణ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్నీ పరికరాలు,పూర్తి స్థాయి చికిత్స తగిన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రూ.20 లక్షల వ్యయంతో మొబైల్ ఎక్స్ రే మిషన్ కొనుగోలు చేసి వాటి ద్వారా జనవరి 2025 నుండి జిల్లా వ్యాప్తంగా 52901 మందికి టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. వీరిలో 1741 మందికి రోగ నిర్ధారణ కాగా 1356 మందికి చికిత్స పూర్తి అయిందని, ప్రస్తుతం 385మందికి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. 21 గ్రామ పంచాయితీలను టీబీ ముక్తి గ్రామ పంచాయితీలుగా గుర్తించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో కొత్త కేసులు నమోదవకుండా 21 నుండి 100 టిబి ముక్తి జిపిలుగా, టిబి ముక్తి మండలాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు టిబి వారియర్లుగా కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో అవగాహన, అనుమానితులకు పరీక్షలు నిర్వహించి లక్ష్య సాధన చేరిన పిహెచ్సీలకు రూ.లక్ష ప్రోత్సాహకాన్ని, జిల్లాలోని మూడు టీబీ యూనిట్ల అభివృద్ధి కొరకై రూ.3లక్షల చొప్పున కలెక్టర్ ప్రకటించారు. అనంతరం టిబి ముక్తి జీపీలుగా తీర్చిదిద్దిన సర్పంచులను, గ్రామ కార్యదర్శులను, వైద్య సిబ్బందిని ప్రశంసపత్రాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ,ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసిద్,డాక్టర్



నాజియా తబస్సుమ్,హెచ్వోడిలు డాక్టర్ గురురాజు,డాక్టర్ ఈశ్వరమ్మ,డాక్టర్ శ్రీకాంత్ భట్,డాక్టర్ జనార్ధన్,పల్మనాలజిస్ట్ డాక్టర్ వెంకట పాపిరెడ్డి,డిప్యూటీ డిఎంహెచ్ఓలు డాక్టర్ జి.చంద్రశేఖర్,డాక్టర్ మాధవ్ కుమార్,ఆర్డీఓ వేణుమాధవ్,వైద్యాధికారులు,వైద్య సిబ్బంది,ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎస్పీఎఫ్ రక్తదాన శిబిరం ఏర్పాటు

### డిజి స్వాతి లక్రా,డిఐజి మాధవరావు ఆదేశాలతో శిబిరం

### వైద్య బృందం పర్యవేక్షణలో విజయవంతంగా రక్త సేకరణ

### స్ఫూర్తిగా నిలిచిన ఎస్పీఎఫ్ విభాగాలు

**నాగార్జునసాగర్ మార్చి 24 ప్రజా జ్యోతి**

సాధారణంగా పోలీస్ అంటే శాంతిభద్రతలు, పహారా,క్రమశిక్షణ మాత్రమే గుర్తొస్తాయి. కానీ,ఆ యూనిఫాం వెనుక కరుడుగట్టిన క్రమశిక్షణే కాదు,కరుణతో నిండిన గుండె కూడా ఉంటుందని నాగార్జునసాగర్ ఎస్పీఎఫ్ సిబ్బంది నిరూపించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 లో భాగంగా వారు నిర్వహించిన రక్తదాన శిబిరం,కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా ఒక సామాజిక బాధ్యతగా సాగింది. తెలంగాణ ఎస్పీఎఫ్ డీజీ స్వాతి లక్రా,జోన్ డి.ఐ.జి ఆర్.మాధవరావు పిలుపు మేరకు నాగార్జునసాగర్ ఎస్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ విజయ్ భాస్కరరావు,ప్రాజెక్ట్ ఆర్ఐ శ్రీనివాసరావు,జెన్కో ఆర్ఐ ప్రతాప్ నాయుడు,రక్తదాన శిబిరని ఏర్పాటు చేశారు.సాగర్ ప్రాజెక్టును,జెన్కో ప్లాంటుల భద్రతా సిబ్బంది,మంగళవారం కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో రక్తా దాతలయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ విజయ్ భాస్కరరావు మాట్లాడుతూ మనిషి ప్రాణాన్ని రక్షించే రక్తాన్ని ఏ ఫ్యాక్టరీలోనూ తయారు చేయలేం.అది కేవలం తోటి మనిషి ఇచ్చే దానంతోనే లభిస్తుంది రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి





అయి,దాతలు మరింత చురుగ్గా ఆరోగ్యంగా ఉంటారు.సమాజంలో ప్రతి ఒక్కరూ ఈ అవగాహన పెంచుకోవాలని పెట్టుకున్నారు,రక్తదాతల ఉత్సాహాన్ని చూసి మహారాజుల సేవా సంఘం సభ్యులు కూడా తోడయ్యారు.రక్తదానం చేసిన వారికీ సంఘం ప్రతినిధులు పండ్లు,పండ్ల రసాలు అందించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ హరికృష్ణ,డాక్టర్ జయంత్ వైద్య సేవలు అందించారు.ఎస్పీఎఫ్ ఆర్.ఐ.లు శ్రీనివాసరావు,ప్రతాప్ నాయుడు,ఎస్.ఐ.లు రఘు బాబు,వెంకటేశ్వర్లు ముందుండి సిబ్బందిని నడిపించారు.వీరికి తోడుగా నర్సింగ్ సూపర్డెంట్ పాలినా,ల్యాబ్ టెక్నీషియన్లు రాజు,వీరబాబు,బి.దుర్గయ్య, మరియు మహారాజుల సేవా సంఘం సభ్యులు భద్రయ్య,నకులరావు,ఉమేష్ బాబు,సప్తగిరి తదితరులు పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరకక ఇబ్బంది పడే ఎంతో మంది బాధితులకు ఈ శిబిరం ద్వారా సేకరించిన రక్తం ప్రాణభిక్ష పెట్టనుంది.సాగర్ ఎస్పీఎఫ్ సిబ్బంది చేసిన ఈ కృషి మిగతా విభాగాలకు,యువతకు ఆదర్శప్రాయంఅని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రకృతి సంబంధిత వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవాలి

## జిల్లా అదనప కలెక్టర్ వై అశోక్ రెడ్డి

నల్గొండ మార్చి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రకృతి సంబంధిత వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చని జిల్లా అదనప కలెక్టర్ వై అశోక్ రెడ్డి అన్నారు. "ఇన్నో యాత్ర " కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాకు విచ్చేసిన విద్యార్థులు, స్టార్టప్ ర్లతో మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నో యాత్ర ద్వారా నూతన ఆలోచనలు ప్రోత్సహించేందుకు వివిధ జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం, స్టార్టఅప్ అవకాశాలు మరియు స్వయం ఉపాధిపై మార్గం నిర్దేశం అతుందని తెలిపారు. నల్గొండ జిల్లా జిల్లాలో నాటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించిన తర్వాత నీటిపారుదల శాతం పెరిగి వ్యవసాయం ఎక్కువగా ఆధారపడి జీవించారని తదుపరి హరితహారం ద్వారా వరి ఆధునిక వంగడాలు జిల్లాలో ఎక్కువ ఉపయోగించడం జరుగుతుందని ప్రస్తుతం ఆసియా ఖండంలోనే నల్గొండ జిల్లా నుంచి అత్యధిక బియ్యం సరఫరా చేయబడటం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయంలో వాడుతున్న రసాయనాల వల్ల భూసారం దెబ్బ తినటంతో పాటు ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలుగుతుందని వ్యవసాయం నుండి రసాయనలను తొలగించి జీవ రసాయనాలను ఉపయోగించి రైతులకు ప్రకృతి తో మమైకమయ్యే చిరు, తృణ, వాణిజ్య పంటలు లాంటి ఆధునిక వ్యవసాయం చేసేలా యువత సృజనాత్మక ఆలోచనలను అందించాలని కోరారు. రైతులు పండించే పంటలను ఎక్కువ రోజులు నిల్వ ఉండెలా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడంలో పాటు, రైతులు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు మార్కెటింగ్ అవకాశాలపై యువత నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించాలని సూచించారు. తదుపరి సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం అంజలిపురం గ్రామానికి చెందిన స్టార్టపర్ అశోక్ రూపొందించిన ఎనిమిది రకాల టూల్స్ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఇప్పటికే మూడు వేల మంది రైతులు వాటిని ఉపయోగిస్తున్నారని చదువులో మధ్యలో ఆగిపోయి వ్యవసాయంలో యాంత్రికరణ పై ఆసక్తి ఉన్న విద్యార్థులకు శిక్షణ ఇచ్చి రైతులకు ఉపయోగపడే యంత్రాలను రూపొందిస్తున్నామని, అట్టి యంత్రాలపై అమెరికాలో ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, హార్టికల్చర్ అధికారి అనంతరెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ డీ ఈ సంపత్ కుమార్, డిఆర్డిఏ ఏపీడి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తమ శాఖలకు సంబంధించి రైతులకు, మహిళా సంఘాలకు, ప్రజలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు చేకూర్చే వాటిపై యువత శ్రద్ధ పెట్టి నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ డి ఎం దుర్గారావు, ఇనోయాత్ర నిర్వాహకులు యాని, ఇనోయాత్ర విద్యార్థులు స్టార్టపర్లు, తదితరులు పాల్గొన్నారు.



# కలుపు మందు నిరోధక పత్తి విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయవద్దు

### జిల్లా వ్యవసాయ అధికారి వెంకట రమణారెడ్డి



**ఆలేరు మార్చి 24 ప్రజా జ్యోతి**

రైతులకు కలుపు మందు నిరోధక పత్తి విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని ఎవరైనా అటువంటి విత్తనాలు అమ్మిన కొన్న చట్టరీత్యా శిక్ష అర్హులని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక రైతు వేదిక నుండి రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ రైతులకు యూరియా అధిక మోతాదులో వాడడం వల్ల కలిగి నష్టాలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పత్తి విత్తనాలు ఎప్పుడైనా లైసెన్సు ఉన్న అధికృత డీలర్ వద్ద నే కొనుగోలు చేయాలని లూజ్ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతే మైసయ్య, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, సరి కల్చర్ ఆఫీసర్ రాజ నరేందర్, ఏ ఈ ఓ శివ కుమార్, రైతులు మాధవరెడ్డి, రమేష్, వేణుగోపాల్ ,నరేందర్ ,మల్లయ్య ,సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం - అంబటి నాగయ్య

### భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా కాగడాల ప్రదర్శన

**మిర్యాలగూడ, మార్చి 24,( ప్రజాజ్యోతి ):**

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దామంటూ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య అన్నారు. ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ (పి.ఎస్.యు) ఆధ్వర్యంలో కామ్రేడ్స్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా సభలు, సమావేశాలు, ప్రదర్శనలు ఈ నెల చివరి వరకు జరపడం జరుగుతుందని,దీనిలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో కాగడాల ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరు అయిన ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వ సాధన కోసం కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు పోరాడుతూ బ్రిటిష్ క్రూరపు రాజ్య హింసకు బలయ్యారన్నారు . 1931 మార్చి 23 రోజున నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం లాహోర్ సెంట్రల్ జైలులో వారిని ఉరితీసి ప్రజా ఉద్యమా నికి జడసి వారిదేహాలను కూడా అప్పచెప్పకుండా నదిలో పారవేసిందన్నారు . సోక్రటీస్, లెనిన్, మార్క్స్ చేగువేరా తో పోల్చుకోదగిన వ్యక్తి, 95 సంవత్సరాల తర్వాత కూడా ధ్రువతారగా మనకు దారి చూపుతు న్నాడన్నారు . కామ్రేడ్ భగత్ సింగ్ సాహసం, తెగవనుపునికి పుచ్చుకొనిసామ్రాజ్యవాద,యుద్ధోన్మాదం,ఆధిపత్యం,అసమానతలు లేనటువంటి సమాజం కొరకు పోరాటా లనుకొనసాగించాలన్నారు. ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ (పి.ఎస్.యు) రాష్ట్ర అధ్యక్షులు




ఆవుల నాగరాజు, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రామయ్య మాట్లాడుతూ కేంద్రంలో ఫాసిస్టు శక్తులు అధికారం చేపట్టాక ప్రభుత్వ రంగసంస్థలన్నీటినిసామ్రాజ్యవాదులకుపెట్టుబడిదారులకు కార్పొరేట్కంపెనీలకు అమ్మకానికిపెట్టారన్నారు. నేడు నెలకొన్న ఆర్థిక, రాజకీయ, సామాజిక సంక్షోభం నుండి దృష్టిని మళ్లించడానికి మత రాజకీయాలుచేస్తున్నారన్నారు . దేశంలో పేదరికం, నిరుద్యోగం,అధిక ధరలు,ఆకలి చావులు పెరుగుతున్నాయి. కామ్రేడ్ భగత్ సింగ్ కలలుగన్న సమాజం కొరకు పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ కార్పోరేట్ హిందుత్వ ఫాసిస్ట్ ప్రమాదం నుండి దేశాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలంతా ఐక్యం కావాలి. ఇదే అమరులకు ఇచ్చే నిజమైన నివాళి. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ మచ్చ వంశీ, నల్లగంతుల అజయ్, నాయకులు బట్టు మహేందర్ రెడ్డి, నల్లెడ మాధవరెడ్డి (రైతాంగ సమితి ), హరికృష్ణ (టివివి) , మనోజ్ , హర్షిత్, జశ్విత్, విరాజిత్, ప్రశాంత్, అజయ్ కుమార్ , చింటూ , రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిసలు కాకూడదు

### ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్

**ఆలేరు మార్చి 24 ప్రజా జ్యోతి**

భగత్ సింగ్ రాజ్ గురు సుగుదేవుల పోరాట స్ఫూర్తితో నేటి యువత ప్రజాక్షేత్రంలో ఉండాలని మత్తుకు బానిసలుగా మారితే వ్యక్తిగతంగానే కాకుండా ప్రజలకు అన్యాయం చేసిన వాళ్లమవుతావని యువత ముఖ్యంగా మత్తుకు బానిస కాకూడదని ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందన పల్లి గ్రామంలో కామ్రేడ్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులర్పించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జనార్ధన్ సీత, గ్రామ ఉపసర్పంచ్ పద్మ



శశిరేఖ, పిఓడబ్ల్యూ నాయకులు ఉమా, పద్మ ,స్వరూప, అనిత, సింధు ,శాంతమ్మ ,సోనీ, సత్తయ్య ,మార్కండేయ ,రమేషు, రాములు, రమేషు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నల్లబండగూడెంలో ఆధ్యాత్మిక కోలాహలం:

### రామాలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన పూజ్య శ్రీ గంటేల వెంకట రమణ

**కోదాడ రూరల్, మార్చి 24 ( ప్రజాజ్యోతి):**

బలుసుపాడు గురుధామ్ గురువర్యులు పూజ్య శ్రీ గంటేల వెంకట రమణ మంగళవారం నాడు నల్లబండగూడెం గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి మందిరం పక్కన నూతనంగా నిర్మించ తలపెట్టిన రామాలయ నిర్మాణ స్థలాన్ని వారు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు తాను విద్యాభ్యాసం చేసిన నల్లబండగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. తన చిన్ననాటి మిత్రులతో కలిసి పాఠశాల ఆవరణలో గడుపుతూ, అప్పట్లో తాము ఆడుకున్న ఆటలు,



చదువుకున్న తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తన స్వగ్రామంతో ఉన్న అనుబంధాన్ని చాటుకుంటూ వారు గడిపిన సమయం అందరినీ ఆకట్టుకుంది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ చైర్మన్ ముంద్రా రామారావు, గ్రామ సర్పంచ్ అలసకాని భవాని శరభేశ్వరరావు, సాయిబాబా గుడి చైర్మన్ నల్లపాటి నరసింహారావు, గ్రామ పంచాయతీ సభ్యులు యం. సీతయ్య, యం రంగారావు, మాజీ వైస్ ప్రెసిడెంట్ నల్లపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే మాగంటి ముత్తయ్య, సుబ్బారావు, ఇ. వెంకటేశ్వర్లు, పెద్దబ్బాయి, నారాయణ, కోటేశ్వరరావు, సిహెచ్. సుధాకర్, యరమాల శ్రీను, అట్లూరి శ్రీనివాసరావు, బట్టు బ్రహ్మయ్య, కె. శేషు తదితర ప్రముఖులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మతాలకు అతీతంగా దళితు ఐక్యం కావాలి

ఆలేరు మార్చి 24, ప్రజా జ్యోతి

దళితులు మతాలకు అతీతంగా ఐక్య కావాల్సిన అవసరం ఉందని పీపుల్స్ యూనియన్ పర్ లిబర్టీ అండ్ జస్టిస్ అధ్యక్షుడు వలిగొండ విజయరాజు అన్నారు. ప్రవీణ్ పగడాల ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆలేరులో దళితులు, భారత రాజ్యాంగం అనే అంశంపై నిర్వహించిన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. దళిత క్రైస్తవులకు సమస్యగా ఉన్న రాష్ట్ర పతి ఉత్తర్వు రద్దు కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపు నిచ్చారు. ప్రవీణ్ పగడాల మరణం పై పౌర సమాజానికి అనుమానాలు ఉన్నాయి అని పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి ప్రవీణ్ పగడాల మృతి పై మాట్లాడిన తీరు క్రైస్తవ సమాజ మనో భావాలను కించ పరిచే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

భారత రాజ్యాంగం సెక్యులర్ స్ఫూర్తి కలిగింది అని దేశ పౌరులు సెక్యులరిజాన్ని గౌరవించాలని పిలుపు నిచ్చారు. పి. రవి కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో పాస్టర్ పి.డేవిడ్, డి యస్ యం ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్యాంసుందర్, రాష్టకమిటి సభ్యులు జంగా శ్రీకాంత్, పి.జితేందర్, సీనియర్ జర్నలిస్టు అన్నమ్మ , స్థానిక పాస్టర్ల సంఘం అధ్యక్షుడు జివరత్నం, దళిత సంఘం నాయకులు శ్రీను, జంగిటి నరేష్, పి. కిషన్, దయాకర్, నవజీవన్ తదితరులు పాల్గొన్నారు.



# మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన డా. పున్నా నాగిని

### ఐదుగురు ప్రత్యేక వైద్య నిపుణులతో 292మంది కి వైద్య పరీక్షలు

**పాలకవీడు, మార్చి 24(ప్రజా జ్యోతి ):**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక హెల్త్ మిషన్ (99 రోజుల కార్యక్రమం)లో భాగంగా మంగళవారం రోజున నేరేడు చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెగా హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ కొనతము వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ క్యాంప్‌ను మెడికల్ ఆఫీసర్ డా. పున్న నాగిని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్యాంప్‌లో మొత్తం 292 మందికి వైద్య పరీక్షలు నిర్వహించబడినవి. అవసరమైన వారికి రక్త పరీక్షలు చేసి, తగిన మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య నిపుణులు,డా. శ్వేత -- స్త్రీ రోగ నిపుణురాలు.డా. యశ్వంత్ -- దంత వైద్య నిపుణులు.డా. ప్రత్యూష -- కంటి వైద్య నిపుణులు.డా. నిఖిల్ -- ఎముకలు & కీళ్ల వైద్య నిపుణులు.డా. వైష్ణవి-- శిశు వైద్య నిపుణులు.డా. అరుణ్ కుమార్-- జనరల్ మెడిసిన్.ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సిబ్బంది, సూపర్వైజర్లు, ఎం పి హెచ్ ఎ (స్త్రీ, పురుషులు ), ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.





# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్



**తుంగతుర్తి, మార్చి 24,(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కుమ్మరి వెంకన్న ఇటీవల మరణించడంతో మంగళవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు రూ.10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మండల పరిధిలోని గానుబండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బత్తుల శివ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి రూ.5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య,జిల్లా నాయకులు గుండగాని రాముల గౌడ్, తడకమళ్ళ రవికుమార్, గోపగాని రమేష్, మల్లెపాక రాములు, గడ్డం సోమేష్ , జలంధర్, గునిగంటి సంతోష్, గుడిపాటి వీరయ్య, యాకూబ్, బొజ్జ సాయి కిరణ్ కొండగడుపుల వెంకటేష్, గోపగాని వెంకన్న, రామనర్సు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి: జిట్ట నగేష్



చిట్యాల మార్చి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి): మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనం మున్సిపల్ కార్మికులకు అందించాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ జరిపే చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెలుతున్న కార్మికుల డి. సి. యం ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ సభ్యులు పాల లక్ష్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేడి శోభ, జనపాల జ్యోతి, యమున, అండాలు, ధనలక్ష్మి,వరమ్మ, కిషన్, శేఖర్, రమణ, నరేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే భారీ జరిమానా

### - ఎస్ఐ బండి సాయి ప్రశాంత్

హాలియా,మార్చి 24(ప్రజా జ్యోతి)

మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులకు రూ.25 వేలు జరిమానా విధిస్తామని హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్ తెలిపారు. మంగళవారం హాలియా పట్టణంలో మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనాలు నడుపుతున్న 10 మంది మైనర్లను గుర్తించి ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ.సాయి ప్రశాంత్ మాట్లాడుతూ పిల్లల మీద ప్రేమ ఉంటే వారికి వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగితే జీవితాంతం బాధపడాల్సి వస్తుందన్నారు.ప్రేమ గారాబం కంటే ప్రాణాలు ఎక్కువనే విషయం తల్లిదండ్రులు గుర్తించాలని హితవు పలికారు.ఇకనుంచి మైనర్లు వాహనాలు నడిపితే రూ.25,000 వరకు జరిమానా వాహనం రిజిస్ట్రేషన్ రద్దు తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయబడతాయని ఎస్ ఐ తెలిపారు.మైనర్లు వాహన అవగాహన లేకుండా డ్రైవింగ్ చేయడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు.ఈ సందర్భంగా పలువురు మైనర్లకు ఎస్ఐ కౌన్సిలింగ్ నిర్వహించారు.



# మూగ జీవాలకు గాలి కుట్టు నివారణ టీకాలు వేయించాలి

### ఎంసీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి

చిట్యాల మార్చి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలం నేరడ గ్రామంలో మంగళవారం నాడు చిట్యాల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పశు వైద్య శిబిరం ను చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి ప్రారంభించారు. 58 ఆవులకు 103 గేదెలకు గాలి కుట్టు వ్యాధి నివారణ టీకాలు వేసారు. అనంతరం ఎంసీ చైర్మన్ మాట్లాడుతూ మూగ జీవాలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని అన్నారు ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకటేశం, మార్కెట్ కమిటీ కార్యదర్శి జానయ్య, వెటర్నరీ డాక్టర్లు వి అభినవ్ జే అమరేందర్, చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, కోనేటి యాదగిరి, దుబ్బాక అరుణ వెంకటరెడ్డి, నాయకులు శిర బోయిన కృష్ణయ్య, పాల్గొన్నారు.



# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ టౌన్,మార్చి24(ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ను పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలు రేపాల వెంకట బ్రహ్మాజీ, సరితల కూతురు, అల్లుడు నిహారిక, నవీన్ ల కుమారుడు యోదాన్ష్ రామ్ పుట్టినరోజు అదేవిధంగా పోనుగోటి దానమూర్తి పుట్టినరోజు సందర్భంగా సతీమణి ధనమ్మ వారి మనుమలు గోవర్ధన్ సాయి, మణికంఠ సుబ్రహ్మణ్యం లా సహకారంతో దాతలు ఆలయ కమిటీ సభ్యులు కలిసి అన్నదానాన్ని ప్రారంభించారు. ఆంజనేయ స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, జాయింట్ సెక్రటరీ బ్యాటరీ చారి,అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, ఓరుగంటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ ముట్టడిలో భాగంగా ముందస్తు అరెస్టు



**ఆలేరు మార్చి 24 ప్రజా జ్యోతి**

అసెంబ్లీ సమావేశంలో విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంటు వివిధ సమస్యల గురించి బడ్జెట్ సమావేశంలో అన్యాయం జరిగినందున బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలానికి చెందిన యువజన విభాగం ఆలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జీవిలికపల్లి వెంకటేశు ను మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

# మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన డా. పున్నా నాగిని

**ఐదుగురు ప్రత్యేక వైద్య నిపుణులతో**

**292మంది కి వైద్య పరీక్షలు**

**పాలకవీడు, మార్చి 24(ప్రజా జ్యోతి ):**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక హెల్త్ మిషన్ (99 రోజుల కార్యక్రమం)లో భాగంగా మంగళవారం రోజున నేరేడు చర్ల



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెగా హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ కొనతము వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ క్యాంప్‌ను మెడికల్ ఆఫీసర్ డా. పున్న నాగిని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్యాంప్‌లో మొత్తం 292 మందికి వైద్య పరీక్షలు నిర్వహించబడినవి. అవసరమైన వారికి రక్త పరీక్షలు చేసి, తగిన మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య నిపుణులు,డా. శ్వేత -- స్త్రీ రోగ నిపుణురాలు.డా. యశ్వంత్ -- దంత వైద్య నిపుణులు.డా. ప్రత్యూష -- కంటి వైద్య నిపుణులు.డా. నిఖిల్ -- ఎముకలు ఉ కీళ్ల వైద్య నిపుణులు.డా. వైష్ణవి-- శిశు వైద్య నిపుణులు.డా. అరుణ్ కుమార్-- జనరల్ మెడిసిన్.ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సిబ్బంది, సూపర్వైజర్లు, ఎం పి హెచ్ ఎ (స్త్రీ, పురుషులు ), ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా రుద్ర నాగలక్ష్మి నియామకం

**కోదాడ టౌన్, మార్చి24 ( ప్రజా జ్యోతి):**



తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కోదాడ పట్టణానికి చెందిన రుద్ర నాగలక్ష్మి నియామకం అయ్యారు. హైదరాబాదులో జరిగిన ఆ సంఘ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ నాగలక్ష్మి కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కు కృతజ్ఞతలు తెలియజేశారు. పద్మశాలి చేనేత సామాజిక సంక్షేమం కోసం తన శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానని తెలిపారు. కాగా ఆమెకి రాష్ట్ర పదవి రావడం పట్ల కోదాడ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గౌర్రె రాజేష్ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# క్షయవ్యాధి పట్ల ఎవరు భయపడాల్సిన అవసరం లేదు

**మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్మోహన్**

**కిమ్స్ ఆస్పత్రిలో క్షయ వ్యాధి అవగాహన సదస్సు**



చిట్యాల మార్చి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి): క్షయవ్యాధి పట్ల ఎవరు భయపడాల్సిన అవసరం లేదని మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్మోహన్ అన్నారు. నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రిలో మంగళవారం నాడు ప్రపంచ క్షయ వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు ఉండటం, రక్తంతో దగ్గు రావడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, రాత్రి వేళలో చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సరైన సమయంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని వైద్యులు తెలిపారు. ప్రజలు అపోహలను విడిచిపెట్టి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని కోరారు. కామినేని ఆసుపత్రిలో క్షయ వ్యాధికి ఉచితంగా సమర్థవంతమైన చికిత్స అందుబాటులో ఉందని తెలియజేశారు. లక్షణాలు ఉన్నవారు ఆలస్యం చేయకుండా ఆస్పత్రిలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లూథర్, ప్రిన్సిపల్ డా బాబాసాహెబ్, ఆస్పత్రి అడ్మినిస్ట్రేషన్ డా రంగారావు, పల్మనాలజీ హెచ్ఓడి డా రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్లు

**కోదాడ టౌన్, మార్చి24 (ప్రజా జ్యోతి):**



కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్లను ప్రధాన ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు, సహాయ ఎన్నికల అధికారి మాధవరపు రామకృష్ణాలు మంగళవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో స్వీకరించారు. అధ్యక్ష పదవికి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఒక్కరే నామినేషన్ వేయగా వైస్ ప్రెసిడెంట్ పదవికి ఉయ్యాల నరసయ్య, గాలి శ్రీనివాస్ నాయుడు, గట్ల నరసింహారావు, సంపేట సుధాకర్ జనరల్ సెక్రటరీ పదవికి గట్ల నరసింహారావు, రామిశెట్టి రామకృష్ణ,సంపేట సుధాకర్, జాయింట్ సెక్రెటరీ పదవికి షేక్ జానీ పాషా, కోదూరు వెంకటేశ్వర్లు, లైబ్రరీ సెక్రటరీ పదవికి గాలి శ్రీనివాస్ నాయుడు, పిడతల హనుమంతరావు, ట్రెజరర్ పదవికి కోదూరు వెంకటేశ్వర్లు, ఎండి హుస్సేన్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ పదవికి వెంకటాచలం, హనుమంతరావు, లేడీ రిప్రజెంట్ పదవికి ధనలక్ష్మి, దుర్గ పోటీలో ఉన్నారు.వీరితోపాటు 8 ఈసీ మెంబర్ పదవులకు పలువు అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# క్షయ రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్**

నల్గొండ మార్చి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రపంచ క్షయ దినం మార్చ్ 24 సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చందం పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై న డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ క్షయ రహిత జిల్లా కోసం ప్రజలు భాగస్వామ్యం తో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ రెండవ దశ వందరోజుల కార్యక్రమం ను అయన ప్రారంభించాడు. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత మొబైల్ ఏ ఐ చెస్ట్ ఎక్స్ రే స్క్రీనింగ్ క్యాంప్స్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు డాక్టర్ రాహుల్, డాక్టర్ దీప వివిధ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కృష్ణకుమారి డాక్టర్ రవి ప్రసాద్ చందం పేట సర్పంచ్ మహ్మద్ సాదిక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రాజేష్ , జిల్లా క్షయ నివారణ కార్యక్రమం సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు. జిల్లా లో క్షయ నిర్మూలన కార్యక్రమం లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి అవార్డు లు, ప్రశంస పత్రాలు అందించారు.



# బాలల పరిరక్షణకు ప్రజలు భాగస్వాములు కావాలి

నాంపల్లి, మార్చి,24((ప్రజా జ్యోతి): బాల్యవివాహాల వలన ఆరోగ్య ఇబ్బందులు కలుగుతాయని, సమాజంలో బాలల పై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా బాలల పరిరక్షణ కమిటీ జిల్లా సభ్యులు రాములు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని దామెర, నేవిల్లగూడెం గ్రామాల్లో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కమిటీలో గ్రామ సర్పంచులు చైర్మన్ గా ఉంటారని తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న బాల్య వివాహాల వలన అమ్మాయిలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని వారి తల్లిదండ్రులకు వివరించి, బాల్య వివాహాలు అరికట్టడంలో ఈ కమిటీ సభ్యులు చొరవ చూపాలన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లల బాధ్యత జిల్లా కమిటీ తీసుకొని వారి చదువు బాగోగులు చూసుకుంటారని అన్నారు. పిల్లలను అక్రమంగా దత్తత తీసుకొని ఇబ్బందులకు గురి కావొద్దు అన్నారు. చట్టపరంగా దత్తత తీసుకోవాలని సూచించారు. బాలలకు ఏమైనా సమస్యలు ఉంటే 1098 నెంబర్ కు కాల్



చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఏరెడ్ల నారాయణరెడ్డి, దామెర శోభ, పంచాయతీ కార్యదర్శులు అశోక్, శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ పూలగొని భాగ్యమ్మ, తల్లోజి యాదమ్మ, ఏరెడ్ల విజయ, నక్క కవిత, బలుసుల శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే చేసి పాస్ పుస్తకాలు ఇప్పించాలంటూ తహసిల్దార్ కి వినతి




**దామరచర్ల, మార్చి 24,( ప్రజాజ్యోతి ):**

మండల కేంద్రమైన దామరచర్ల లోని సర్వే నంబర్ 826 లోని ప్రభుత్వ భూమిలో సర్వే చేసి పాస్ పుస్తకాలు ఇప్పించాలంటూ మంగళవారం రైతులు కొందరు తహసీల్దార్ బి జవహర్లాల్ కు వినతి పత్రం అందజేశారు. గతంలో ఉన్న రికార్డుల పరంగా సర్వే చేసి కొత్త పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్జల రమణారెడ్డి, దారగాని సురేష్, సైదులు, జానకి రాములు, తదితరులున్నారు.

# పద్మ శాలి సేవా పురస్కార్ అందుకున్న చేరుపల్లి ముత్యాలు..

**హాలియా,మార్చి24(ప్రజా జ్యోతి)**

పద్మశాలి టెక్స్ టైల్స్ లైఫ్ స్టైల్ ఎక్స్పో వారు హైదరాబాద్ కేబిఆర్ కన్వెన్ లో నిర్వహించిన ఉగాది సేవ పురస్కారాల్లో భాగంగా హాలియా మున్సిపాలిటీకి చెందిన పద్మశాలి సంఘానికి చెందిన కౌన్సిలర్ చేరుపల్లి ముత్యాలు ని సన్మానించి పద్మశాలి సేవ పురస్కార్ ను మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేసే ప్రతి




ఒక్కరికి పద్మశాలి సంఘం సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. చేనేతల ఐక్యతకు పద్మశాలీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న చేరుపల్లి ముత్యాలు కి అవార్డును అందజేశారు. కార్యక్రమంలో మార్తా రమేష్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. కౌన్సిలర్ ముత్యాలకు సేవా పురస్కార్ లభించినందుకు పట్టణ పద్మశాలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండవ సారి ఎన్నికైన సూదగాని శ్రీహరి.

**యాదగిరిగుట్ట, మార్చి 24,(ప్రజా జ్యోతి )**

యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు ఇతర సభ్యులను ఏక గ్రీవంగ్ అందరూ కలసి రెండవ సారి ఎన్నుకోవటం జరిగినది. అధ్యక్షుడిగా సూదగాని శ్రీహరి, ఉపాధ్యక్షులు గా పెంట రమేష్ మరియు సారాశి సంతోష, ప్రధాన కార్యదర్శిగా అయిరేని కృష్ణ, సహాయ కార్యదర్శి గా దండమేని గణేష్, కోశాధికారి. కొన్నె వెంకటేష్, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యదర్శిగా బి. రేణుక, కార్యవర్గ సభ్యులు గా కనకరాజు మరియు నవితలను ఎన్నుకోవటం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు సుదగాని శ్రీహరి మాట్లాడుతు రెండవ సారి న ఎన్నికకు సహకరించిన న్యాయవాద సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ. యాదగిరిగుట్ట కోర్టు కు. పర్మినెంట్ కోర్టు బిల్డింగ్ కు. న తోటి న్యాయవాదరు ల సహకారం తో కృషి చేస్తానన్నారు. ఇట్టి సమావేశానికి సీనియర్ న్యాయవాదులు గుడ్ల స్వామి, మొగుల్లా రాజిరెడ్డి, గొట్టిపాముల సాయికృష్ణ, దప్పు వీరస్వా మి ,ఎరుకల సత్యనారాయణ తదితర న్యాయవాదులు హాజరయ్యారు.



# నేడు చింతపల్లి మండల కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపు

**చింతపల్లి మార్చి 24(ప్రజాజ్యోతి)**

నేడు చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మండల వైద్యధికారి డాక్టర్ శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తునా మన్నారు .స్పెషలిస్టులయిన జనరల్ ఫిజిషియన్,అర్థోపెడిక్ పిడియాట్రీట్,డెంటల్,గైనకాజిస్ట్,కంటి వైద్యులచే ట్రీట్మెంట్ ఇవ్వడంతో పాటు రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని చింతపల్లి మండల ప్రజలు సద్వినియొగం చేసుకోవాలని డాక్టర్ శ్రీదేవి తెలిపారు.



# యూనిప్యాడ్ల ఆవశ్యకతపై విద్యార్థినీలకు అవగాహన

నాంపల్లి, మార్చి,24(ప్రజా జ్యోతి):మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లి, పసునూరు, ముష్టిపల్లి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో బాలికా విద్యార్థినులకు యూనిప్యాడ్లు పంపిణీ చేశారు. వాటి వాడకాన్ని ప్రోత్సహించేందుకు 'పాజెక్టశక్తి' కార్యక్రమం నిర్వహించారు. రోటరీ క్లబ్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు వాటి ఉపయోగాన్ని వివరించారు. రోటరీ క్లబ్ మేనేజర్, ఎస్బిఐ నాంపల్లి మేనేజర్ ఎమ్. నాగరాజు,




మండల విద్యాశాఖ పక్షాన మండల విద్యాధికారి కె. మల్లిఖార్జునరావు కృతజ్ఞతలు తెలిపారు. బాలికల ఆరోగ్యం, ఆర్థిక సహాయం అందించినందుకు రోటరీ క్లబ్, ఆర్ టి యం పద్మశ్రీ ,స్కూల్ మహిళ ప్రతినిధులు శిరీష మృదులా నాన్సీ, రమాదేవి, ఉజ్వల ఉపాధ్యాయురాలు, ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్ ,రమాదేవి, రాజశేఖర్ లకు ధన్యవాదాలు తెలిపారు. యూనిప్యాడ్ల ఆవశ్యకత, బాలికల ఆరోగ్యం, సర్వైకల్ క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా ఉండేందుకు యూనిప్యాడ్ల వాడకాన్ని ప్రోత్సహించారు.

# వైద్య సేవల్లో ప్రతిభకు గుర్తింపు -- డాక్టర్ నరేష్‌కు ఉత్తమ డాక్టర్ పురస్కారం

### కొత్తగూడెం టిబి ఫ్రీ గ్రామంగా గుర్తింపు



**గరిడేపల్లి,మార్చి 24(ప్రజా జ్యోతి):**

వైద్య సేవల్లో విశేష కృషి చేసి ప్రజల మన్ననలు పొందిన గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కు "ఉత్తమ డాక్టర్" పురస్కారం లభించింది.ఈ అవార్డును కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,డిఎంహెచ్ఓ వెంకట రమణ చేతుల మీదుగా ప్రదానం చేశారు.టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్తగూడెం గ్రామం గత మూడు సంవత్సరాలుగా ఒక్క టిబి కేసు కూడా నమోదు కాకపోవడంతో "టిబి ఫ్రీ గ్రామం"గా ప్రకటించడం జరిగింది.అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన టిబి కేసులకు సకాలంలో మందులు అందజేయడం, నిరంతర ఫాలోఅప్స్ నిర్వహించడం, పౌష్టికాహార కిట్లు అందించడం ద్వారా క్షయ వ్యాధి నియంత్రణలో సమర్థవంత మైన సేవలు అందించినందు కు గాను డాక్టర్ నరేష్‌కు పురస్కారం లభించింది. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా అమలుచేస్తూ,వైద్య సేవల్లో విశేష ప్రతిభ కనబరిచినందుకు అధికారులు ఆయన సేవలను ప్రశంసించారు.అనంతరం కొత్తగూడెం సర్పంచ్ సుధా,గ్రామ కార్యదర్శి గోపి కి ప్రశంసా పత్రములు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,డాక్టర్లు,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హాలియా మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ ఆమోదం

హాలియా,మార్చి24(ప్రజా జ్యోతి) హాలియా మున్సిపాలిటీ 2026 -27 సంవత్సర వార్షిక బడ్జెట్ ను మున్సిపాలిటీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది.మంగళవారం నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ సమావేశ హాల్లో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా 2025-26 సవరించిన అంచనాలు, 2026-27 బడ్జెట్‌ను సమర్పించారు.2025-26లో రూ. 308.03 లక్షల ఆదాయం, సమాన వ్యయం ఉండగా రూ.292.66 లక్షల నిల్వ ఉందన్నారు. 2026-27లో రూ.357.03 లక్షల ఆదాయం,మొత్తం బడ్జెట్ రూ. 649.69 లక్షలుగా ప్రతిపాదించారు.క్యాపిటల్ ఖాతాలో రూ.2790.53 లక్షలు చూపించారు.రహదారులు, డ్రైనేజీ,తాగునీరు,పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇచ్చారు.బడ్జెట్‌ను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ,గౌహర్ జబీన్,చెరుపల్లి ముత్యాలు,చిట్టిపోలు శ్రీదేవి,కడ మంచి ప్రమీల,బొంగరాల యేసు రాజు,పిల్లి చంద్రకళ,ప్రసాద్ నాయక్,యడవల్లి మేరీ తదితరులు పాల్గొన్నారు.




# మారుమూల గిరిజన ప్రాంతమైన పొగిళ్ల సందర్శన

### చందంపేట మండలం, పొగిళ్ల, కంబాలపల్లి భూ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

### ఏప్రిల్ 15 నుండి పొగిళ్ల భూముల సర్వేకు ప్రత్యేక సర్వే బృందాల ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం పాఠశాల ఆవరణలో గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామంలో ఉన్న భూ సమస్యల విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడుతూ పొగిళ్ల గ్రామంలో సర్వేనెంబర్ 2 లో సుమారు 1056 ఎకరాలు ఉందని, గతంలో డిఫామ్ పట్టాలు ఇవ్వడం జరిగిందని, 2023 లో ఎల్ ఆర్ యు పి అమలు సందర్భంగా కొంతమంది రైతుల భూములకు పట్టాలు రాలేదని, కొంతమంది రైతులకు ఎక్కువ భూమి రికార్డు కావడం, కొంతమందికి రికార్డు కాకపోవడం జరిగాయని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా, కంబాలపల్లి లో ఇదే విషయమై మోకా సర్వే నిర్వహించడం జరుగుతున్నదని, అక్కడ సర్వే పూర్తయిన తర్వాత ఏప్రిల్ 15 నుండి పొగిళ్లలో భూముల సర్వే తో పాటు, మోక సర్వే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు సర్వేకు సహకరించాలని, ప్రస్తుతం ఉన్న పట్టాలు, రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించి, మోకాపై ఉన్న రైతుల జాబితాను గ్రామం పంచాయతీ నోటీస్ బోర్డులో ప్రదర్శించి అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం, వాటిని పరిష్కరించి, పూర్తి విచారణ నిర్వహించి భూ భారతి ద్వారా అర్హులైన రైతులకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకోగా కంబాలపల్లి నుండి పొగిళ్ల వరకు ఆర్ అండ్ బి రహదారి మరమ్మతులు చేయించాలని ,సబ్ స్టేషన్ మంజూరు అయిందని వెంటనే పనులు మొదలుపెట్టాలని, గ్రామ సమాఖ్య భవనం మంజూరు కాగా, వివాదాల కారణంగా నిలిచిపోయిందని, అలాగే పట్టాలతో పాటు, ఫారెస్ట్ భూములకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకుగాను ప్రభుత్వం అమలు చేసే పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని, సెరికల్చర్, టెంట్ హౌస్, కిరాణా తదితర చిన్న చిన్న వ్యాపారులు నిర్వహించుకునేందుకు ప్రభుత్వము బ్యాంకు ద్వారా రుణం మంజూరు చేస్తుందని, అంతేకాక శిక్షణ ఇస్తామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. తక్షణమే గ్రామ సమాఖ్య భవన నిర్మాణాన్ని చేపట్టాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్



అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు. పిల్లలతో అంగన్వాడి కేంద్రం ద్వారా ఇస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి టీచర్ తో విద్యార్థులకు బోధించే కథలు, ఆట,పాటలు, అన్నింటిని అడగడమే కాకుండా పిల్లల కు పెట్టే భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా విద్యుత్తు ఇస్తున్నందున తక్షణమే ఫ్యాను, లైట్లు ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఆ తర్వాత పల్లె దవ ఖానాను సందర్శించి ప్రజలకు అందిస్తున్న వైద్య సౌకర్యాలపై ఆరా తీశారు. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ రెగ్యులర్గా పల్లె దవఖానను సందర్శించాలని ఆదేశించారు. ప్రస్తుతం నర్సు వైద్య సేవలు అందిస్తున్నదని, రోగం తీవ్రతను బట్టి ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం, లేదా ఆస్పత్రికి పంపించాలని ఆదేశించారు. గ్రామంలో పరిశుభ్రత ఉండేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ జటావత్ జయేందర్ ను, కార్యదర్శి రవిని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం, కంబాలపల్లి సర్పంచ్ గోవిందు నివసిస్తున్న రేకుల వలయం తండాను సందర్శించి అక్కడ పాఠశాలలో ఉపాధ్యాయుడు రావడం లేదని తెలుసుకొని తక్షణమే ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం కంబాలపల్లి రైతు వేదికలో రైతులు, గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను తెలియజేయాలని కోరగా సర్వేనెంబర్ 50, 37, ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని, గడచిన పది సంవత్సరాల నుండి తమ భూములకు పట్టాలు లేవని, కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గువ్వలకుంట లో టీచర్ను నియమించాలని, తాగునీటి సమస్య తీర్చాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఇందుకు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టా పాస్ బుక్కులు జారీ చేసేందుకు కంబాలపల్లి లో



సర్వే నంబర్ 50లో మోకా సర్వే పూర్తి చేయడం జరిగిందని, మంగళవారం నుండి 37 సర్వేనెంబర్ లో ప్రారంభిస్తున్నామని, ఇందుకు రైతులు పూర్తిగా సహకరించాలని, అనంతరం ఒకటి నుండి 49 సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను సైతం పరిష్కరిస్తామని, ఉన్నభూమి కన్నా ఎక్కువ రికార్డు అయినందున సమస్యలు వచ్చాయని, సర్వే పూర్తయిన తర్వాత మోకాపై ఉన్న వారి వివరాలన్ని ఆధారం చేసుకుని భూభారతి ద్వారా పట్టాలిస్తామని తెలిపారు. ఫారెస్ట్ భూములు సాగు చేసుకుంటున్న రైతుల సమస్యలను తీర్చేందుకు ఇందిర జల ప్రభ కింద బోర్లు, సోలార్ విద్యుత్ వంటివి ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో నెలకొన్న ఫారెస్ట్, రెవెన్యూ భూములకు సంబంధించి జాయింట్ సర్వే నిర్వహించాలని తహసిల్దార్ శ్రీధర్ బాబును ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి గదులు, ప్రహరీ నిర్మాణం, తాగునీరు కిచెన్ షెడ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మీటింగ్ లో తీర్మానం చేసి అంచనాలు రూపొందించి పంపించాలని, నిధులు విడుదల చేస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు డిపిఓ శంకర్ నాయక్ ,డి ఈ ఓ బిక్షపతి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, ఆర్డబ్ల్యూఎస్, ట్రాన్స్కో, మైనింగ్ తదితర శాఖ అధికారులు, చందంపేట తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, తదితర అధికారులతో పాటు, పొగిళ్ల, కంబాలపల్లి సర్పంచులు తదితరులు ఉన్నారు.

# రక్తహీనతకు గురికాకుండా విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలి

## – మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ

## గర్ల్స్ హైస్కూల్లో రక్తహీనత పరీక్షలు, అవగాహన సదస్సు

**మిర్యాలగూడ, మార్చి 24,( ప్రజాజ్యోతి ):**



రక్తహీనతకు గురికాకుండా విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి




సుధా బాలకృష్ణ అన్నారు. అనీమియా ముక్తి భారత్ లో భాగంగా ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రీషియన్స్ , అర్చన పిల్లల వైద్యశాల సంయుక్తంగామిర్యాలగూడ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉచిత రక్త పర్సంటేజ్ పరీక్షల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని పురపాలక చైర్ పర్సన్ సుధా ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడంతోనే జీవితంలో ఏదైనా సాధించవచ్చు అన్నారు. విద్యార్థులు బయటి ఆహార పదార్థాలను పూర్తిగా నిషేధించి ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. తాను చదివిన పాఠశాలకే ముఖ్యఅతిథిగా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రముఖ చిన్న పిల్లల వైద్యుడు డాక్టర్ జి .అంజయ్య మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం 55 శాతం మంది విద్యార్థులు రక్తహీనత సమస్యతోబాధపడుతున్నారని తెలిపారు. దేశానికి వెన్నెముక లాగా ఉన్న అమ్మాయిలు రక్తహీనత సమస్యతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను తమ వంతుగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎలాంటి సూది ఉపయో గించకుండా అధునాతన యంత్రం సహాయంతో కేవలం వేలిముద్ర ద్వారా రక్తం పర్సంటేజ్ ని గుర్తించవచ్చునితెలిపారు. ఆకుకూరలు , పప్పు ధాన్యాలు పండ్లు , మాంసం తినడంతో రక్తం నిల్వ పెంచుకోవచ్చని తెలిపారు. రెండు రోజులపాటు వైద్య శిబిరంలో పాఠశాలలోని విద్యార్థినులందరికీ పరీక్షలు చేసిఅవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కేమ వెంకటేశం పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పురపాలక చైర్ పర్సన్ స్వయంగా రక్త పరీక్షలు చేయించి కొన్నారు.

# కోదాడరోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేయొద్దు.. కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి

**కోదాడ పట్టణంలో ఆపరేషన్ రోప్ స్పెషల్ డ్రైవ్**

**కోదాడ టౌన్,మార్చి24 (ప్రజా జ్యోతి):**

జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ పట్టణంలో




ప్రజల, వాహనదారుల సౌకర్యార్థం సూర్యాపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి "ఆపరేషన్ రోప్" కార్యక్రమం చేపట్టడం జరిగినదని కోదాడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి అన్నారు. దీనిలో భాగంగా ఈరోజు కోదాడ పట్టణంలో పలు ప్రధాన రోడ్డు లలో ఉన్న ఆక్రమణలను మున్సిపాలిటీ అధికారులతో కలిసి తొలగించారు. అలాగే రోడ్డు పై ఉన్న మట్టి కుప్పలు, చెత్తను, రాళ్ళను తొలగించి రోడ్డు సక్రమంగా కనిపించేలా వినియోగించేలా చేశారు. ముఖ్య




పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి, ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ప్రమాదాలు జరగకుండా చేయడం, ఆక్రమణలు, అనధికారిక పార్కింగ్ తొలగించడం, వాహనాలు క్రమపద్ధతిలో వెళ్లడం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో ఆపరేషన్ రోప్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ప్రజలు, వాహనదారులు, వ్యాపారులు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.




# బేటీ బచావో - బేటీ పడావో అవగాహన కార్యక్రమం



చింతలపాలెం, మార్చి 24 (ప్రజా జ్యోతి) : బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమం సందర్భంగా గుడి మల్కాపురంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ పోల్నేడి నర్సమ్మ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల అభివృద్ధి దేశ అభివృద్ధికి మూలాధారమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఆడపిల్లలకు సమాన హక్కులు కల్పించి, విద్యావంతులను చేయాలని సూచించారు. బాలికలు చదువులో ముందుకు వచ్చి ఉన్నత స్థాయిలో నిలవాలని ప్రోత్సహించారు. అలాగే సమాజంలో కొనసాగుతున్న ఆడ శిశు హత్యలు (భ్రుణ హత్యలు) పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. లింగ నిష్పత్తిలో సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని. గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణ వంటి చట్టవిరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ పథకాల ద్వారా బాలికలకు లభించే ప్రయోజనాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడిశెట్టి నర్సింహారావు, కార్యదర్శి అనిత కుమారి, అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎమ్ లు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అలుగు నీటితో అవస్థలు.. శాశ్వత కాలువ నిర్మించాలి

**మున్సిపల్ చైర్మన్‌కు కౌన్సిలర్ జయమ్మ వినతి**

చౌటుప్పల్, మర్చి 24 ( ప్రజా జ్యోతి )చౌటుప్పల్ చెరువు అలుగు నీరు సక్రమంగా వెళ్లేలా శాశ్వత కాలువను నిర్మించాలని 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ కోరారు. మంగళవారం ఆమె మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావనికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చెరువు నిండి అలుగు పోసినప్పుడు నీరంతా ఒకే వైపు ఉన్న డ్రైనేజీ ద్వారా వెళ్తుండటంతో పట్టణంలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అలుగు నీరు డ్రైనేజీ నుంచి పొంగి రోడ్లపైకి, సమీపంలోని వ్యాపార దుకాణాల్లోకి, కాలనీల్లోకి చేరుతోందని కౌన్సిలర్ వివరించారు. దీనివల్ల వ్యాపారులు భారీగా నష్టపోవడమే కాకుండా, జాతీయ రహదారిపై వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారుహైవే విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డుకు అవతలి వైపు ఉన్న డ్రైనేజీలోకి కూడా అలుగు నీరు వెళ్లేలా ప్రత్యేక పైపులైన్ లేదా కాలువ నిర్మించాలని డిమాండ్ చేశారు. తద్వారా చెరువు కట్టకు ముప్పు తప్పుతుందని, ప్రజలకు ఊరట లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు బండారు నరసింహ, మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, బత్తుల దాసు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నాయకులు అక్రమ అరెస్ట్.

రామన్నపేట మార్చి ( ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ ప్రజల బతుకులను ఆగం చేస్తూ భావితరాలకు భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి అరాచక కమిషన్ల పాలన నిలదీస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్ రామచంద్ర రావు నేతృత్వంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం తలపెట్టిన సందర్భంగా ఈరోజు పోలీసులు రామన్నపేట బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య నీ అక్రమంగా ఇంటిదగ్గర అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది ఇలాంటి అక్రమ అరెస్టులకి భయపడేది లేదని కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో ఇచ్చినటువంటి ఆరు ఆరు గ్యారెంటీలు మహిళలకు 2500 రైతులకు రైతుబంధు ఎకరాకు 15000 వేస్తామని వేయకపోవడం వృద్ధులకు పింఛన్ 4000 ఆడబిడ్డల పెళ్లి చేస్తే తులం బంగారం ఇస్తామన్నాడు స్కూటీలు పంపిణీ చేస్తామని ఇలాంటి అనేక మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి హామీలను నెరవేర్చక పోగా ప్రజలని మభ్యపెడుతూ కడుపుతున్న కాంగ్రెస్ పార్టీ విధానాలని జనాలలోకి బిజెపి తీసుకెళ్లడాన్ని జీర్ణించుకోలేక ప్రజలలో బిజెపికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇలాంటి అరెస్టులు కాంగ్రెస్ ప్రభుత్వం చేయించడం కాంగ్రెస్ దుర్మార్గ పాలనని అంతానికి నాంది అని రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని



ఇలాంటి అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలని ఆపలేరని ప్రజల కోసం పనిచేయడంలో బిజెపి ఎప్పుడు ముందుంటుంది ప్రజల పక్షాన ఎల్లప్పుడూ ఉంటామని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరుగుతుంది రామన్నపేట మండలంలో అరెస్టు చేసిన వారిలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లపు దుర్గయ్య రాజన్న రమేష్ కొడారి వెంకన్న సూరి మల్లేష్ తదితరులని అరెస్టు చేయడం జరిగింది.

# కొత్తగూడెం గ్రామ పంచాయతీ కి జాతీయ స్థాయి గుర్తింపు




చింతలపాలెం, మార్చి 24 (ప్రజా జ్యోతి):

చింతలపాలెం మండలంలోని కొత్తగూడెం గ్రామపంచాయతీకి జాతీయ స్థాయిలో గౌరవప్రదమైన గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం గ్రామపంచాయతీ ప్రతిష్టాత్మకమైన బెస్ట్ విలేజ్ అవార్డు ను దక్కించుకుంది. గ్రామంలో క్షయవ్యాధి నివారణకు చేపట్టిన చర్యలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య సేవల విస్తరణ వంటి అంశాల్లో సమగ్రంగా పనిచేయడం వల్ల ఈ పురస్కారం లభించినట్లు సర్పంచ్ శారద సామ్య నాయక్ తెలిపారు. ఈ అవార్డును సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా అందజేశారు. సర్పంచ్ మళావత్ శారద సామ్య నాయక్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ సమన్వయంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావడం ముఖ్య పాత్ర పోషించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామానికి జాతీయ స్థాయి గుర్తింపు రావడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి గోపయ్య అక్కడికక్కడే మరణించినాడు

నేరేడుచర్ల మార్చి 24 (ప్రజా జ్యోతి)నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి చెందిన చెన్నబోయిన గోపయ్య తండ్రి నాగయ్య వయసు 37 సంవత్సరాలు చెన్నబోయిన గోపయ్య మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో దిర్శించర్ల గ్రామ శివారులో గల తన బావమరిది మోదాల సాయికి చెందిన వరి పొలంను కోపించే క్రమంలో బోరు మోటర్ కు ఉన్న కరెంటు వైర్ ను పక్కకు తీస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి గోపయ్య అక్కడికక్కడే మరణించినాడు మృతుని భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది, మృతునికి ఒక కూతురు, ఒక కొడుకు కలరు.



# బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు మరియు నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

రామన్నపేట మార్చ్ 24 ప్రజా జ్యోతి

ఈరోజు రామన్నపేట మండలంలో టిఆర్ఎస్వి విద్యార్థి విభాగం విద్యార్థుల సమస్యలపై ఫీజు రీఎంబర్స్ పై అసెంబ్లీ ముట్టడి పిలిపించిన నేపథ్యంలో రామన్నపేట పోలీసులు ఉదయం టిఆర్ఎస్విమండల అధ్యక్షుని ఇంటి వద్దకు మరియు మిగతా నాయకుల ఇండ్ల వద్దకు వెళ్లి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తీసుకురావడం జరిగింది అరెస్ట్ అయిన వారు బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు జాల అమరేందర్ రెడ్డి సోషల్ మీడియా



మండల అధ్యక్షుడు ఆవుల శ్రీధర్ వార్డు మెంబర్ నల్ల సైదులు నాయకులు చెరుకు ఉపేందర్ కొండగడప చింటూ తదితరులు ఉండడం జరిగింది

# శాసన మండలి చైర్మన్ గుత్తా ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



చిట్యాల మార్చి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళ వారం నాడు అసెంబ్లీ ఆవరణలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, శాసనమండలి విప్ అద్దంకి దయాకర్, మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా పుష్పగుచెం కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, వార్డు మెంబర్లు జన్నపాల శ్రీను, మేడబోయిన స్వాతి శ్రీను, యువజన నాయకులు బోయ స్వామి, జన్నపాల రామ్ తదితరులు పాల్గొన్నారు.



# తంగడపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

-- పేదలకు నాణ్యమైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యం

-- మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని

చౌటుప్పల్, మార్చి 24 (ప్రజా జ్యోతి): పేదలకు నాణ్యమైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని తెలిపారు. 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక'లో భాగంగా తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ సమాజంలోని పేద వర్గాలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఆర్థోపెడిక్, డెంటల్, ఆప్తమాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల వైద్యులు రోగులను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. వందలాది మంది ప్రజలు హాజరై సేవలను పొందారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రరెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ యశోద, డాక్టర్ కాటంరాజు, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణలో ఐలు అభ్యర్థులు, యం శ్రీనివాసరావు, సిహెచ్ శైలజలు, గెలుపును పురస్కరించుకొని స్వీట్లు పంపిణీ తో వేడుకలు

**న్యాయవాద సమస్యల పరిష్కారం కోసం కృషి**

**ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి**

**రామన్నపేట మార్చి 24 (ప్రజా జ్యోతి)**

న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణలో గెలుపొందిన ఐ లు అభ్యర్థులు యం శ్రీనివాసరావు, సిహెచ్ శైలజాలు, కృషి చేస్తారని ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్



రెడ్డి అన్నారు. గెలుపును పురస్కరించుకొని బార్ అసోసియేషన్ లో సీట్లు పంపిణీ చేసి వేడుకలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ బార్ కౌన్సిల్లో సమస్యలు పేరుకుపోయాయని వాటి పరిష్కారం కోసం బార్ కౌన్సిల్లో, మరియు న్యాయవాదులతో కలిసి పరిష్కారాన్ని కృషి చేస్తారని వారు అన్నారు. న్యాయవాదులు ఆరోగ్య భీమా అలాగే డెత్ బెనిఫిట్స్ జూనియర్ అడ్వకేట్ లకు స్టయిఫండ్ 10000 ఇవ్వాలని, మహిళా న్యాయవాదులకు ప్రత్యేక బార్ అసోసియేషన్ లు ఏర్పాటు చేయాలని మెటర్నిరీ బెనిఫిట్ ఇవ్వాలని రాబోయే కాలంలో కృషి చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, ఉపాధ్యక్షులు యాదాసు యాదయ్య, ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగ్గయ్య,ఉయ్యాల హనుమంతు గౌడ్, కేమ రామదాసు,బాస రాజు అశోక్ కుమార్, డేవిడ్,దినేష్ కుమార్ నోముల స్వామి సతీష్ రెడ్డి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు డి ఏ వి హైస్కూల్ విద్యార్థి ఎంపిక

**నాగార్జునసాగర్ మార్చి 24 ప్రజా జ్యోతి**



నాగార్జునసాగర్ డి ఏ వి హైస్కూల్ 9వ తరగతికి చెందిన విద్యార్థి దొరై సాత్విక్ రాజ్ జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక. ఫిబ్రవరి 20 నుంచి 23 వరకు మహబూబ్ నగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ కాంపిటీషన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి బాయ్స్ టీంకు ఎంపికైనట్లుగా పాఠశాల పి ఈ టి ఏ సాయికృష్ణ తెలిపారు.మార్చి 27 నుంచి 29 వరకు ఉత్తరప్రదేశ్ లోని ముజఫర్ నగర్ జిల్లాలోని శ్రీ ప్యారేజీ మహారాజ్ స్పోర్ట్స్ అకాడమీలో జరగనున్న 38వ జూనియర్ జాతీయస్థాయి నెట్ బాల్ ఛాంపియన్షిప్ నాలుగవ ఫాస్ట్ 5 జూనియర్ పోటీలలో తెలంగాణ జట్టు తరఫున ఆడనున్నట్లుగా తెలిపారు.నెట్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ జాతీయ బాలుర జట్టుకు ఎంపికైన దొరై సాత్విక్ రాజ్ ను నాగార్జునసాగర్ జెన్కో సి ఇ వి మంగేష్ కుమార్,ఎస్ ఇ బి రఘురాం,సివిల్ ఎస్ సి డి రామకృష్ణారెడ్డి,ఈ సత్య శివకుమార్,జి ఆర్ కే ప్రసాద్,పాఠశాల ప్రధానోపాధ్యాయు లు జే పవన్ కుమార్,పి ఈ టి ఏ సాయికృష్ణ,ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థులు అభినందించారు.

# భార్య కాపురానికి రావడం లేదని.. తాను విషము తాగి... మూడేళ్ల కూతురికి విషమిచ్చిన రవి

**కూతురు మృతి.. తండ్రి రవి పరిస్థితి విషమం**

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 24, (ప్రజాజ్యోతి) : భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపనతో తన మూడేళ్ల కూతురికి విషమిచ్చి తాను విషము తాగిన సంఘటన సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చుమ్మ గూడెం గ్రామంలో జరిగింది. విష ప్రభావము ఎక్కువ కావడంతో కూతురు మేఘన మరణించగా తండ్రి వరికుప్పల రవి పరిస్థితి విషమంగా మారింది. ఈ సంఘటన వివరాలు సంస్థాన్ నారాయణపురం మండలం పోలీస్ స్టేషన్ ఎస్ఐ జగన్ తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. మండలంలో నీ లచ్చుమ్మ గూడెం గ్రామానికి చెందిన వరికుప్పల రవి (30) తో రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలానికి చెందిన స్వాతితో నాలుగేళ్ల క్రితం వివాహమై ంది. వీరికి ఇద్దరు కూతుర్లు పుట్టారు. గత ఆరు నెలల నుంచి భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. భార్య స్వాతి తన 9 నెలల చిన్నారి మయూరిని, మూడు సంవత్సరాల వయసున్న మేఘనను తీసుకొని 3 నెలల క్రితం పుట్టింటికి వెళ్లింది. ఇటీవల తండ్రి రవి అత్తగారింటి నుంచి పెద్ద కూతుర్ని తీసుకుని లచ్చుమ్మ గూడెంకు వచ్చాడు. దీనితో భార్య స్వాతి మాడుగుల పోలీస్ స్టేషన్లో భర్త వరికుప్పల రవి పై ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న మాడుగుల స్టేషన్ పోలీసులు వరికుప్పల రవికి ఫోన్ చేసి 23వ తేదీన కూతుర్ని తీసుకుని రావలసింది గా చెప్పారు. దీనితో మరింత మనస్థాపానికి గురైన రవి అదే రోజు ఎలకల మందును తాను తాగి కూతురు మేఘనకు సాగించాడు. ఈ విషయం తెలిసిన బంధువులు వెంటనే వారిని నలగొండ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం మేఘనను హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రికి పంపించగా చికిత్స పొందుతూ మృతి చెంది ంది. తండ్రి పరిస్థితి సీరియస్ గా ఉంది. వరికుప్పల రవి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగన్ తెలిపారు.

# వదులుకుంటే వెనుకబడతాం -- సద్వినియోగం చేసుకుంటే ముందుంటాం..!

**జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్సై క్రాంతి కుమార్**

**తుంగతుర్తి, మార్చి 24,(ప్రజా జ్యోతి):**

పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 28 న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ లో ఉన్న మీపై వివిధ కారణాలతో పెట్టిన కేసులను మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను, భార్యాభర్తలకు సంబంధించిన కేసులు, చిన్నచిన్న కొట్లాట ల కేసులు లోక్అదాలత్ ద్వారా కక్షి దారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు.



లోక్అదాలత్ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందుతాయని పేర్కొన్నారు. ఈనెల 28 న మండల కేంద్రంలోని న్యాయస్థాన ప్రాంగణంలో లోక్అదాలత్ జరుగుతుందని తెలిపారు. రాజీ పద్ధతిలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, అన్నిరకాల సివిల్ కేసులు జాతీయ లోక్ అదాలత్లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకుని తమ సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు.రాజీ మార్గం రాజమార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు.

# అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న వడ్డెర నాయకుల అరెస్ట్

**భూదాన్ పోచంపల్లి, మార్చి 24 (ప్రజాజ్యోతి):**

వడ్డెర కార్పొరేషన్ సాధన కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న వడ్డెర సంఘం నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. భూదాన్ పోచంపల్లి మండలం దంతూరు గ్రామం నుండి బయలుదేరిన యాదాద్రి జిల్లా వడ్డెర సంఘం ఉపాధ్యక్షుడు బోదాసు చిన్న ఈదయ్య, పోచంపల్లి మండల అధ్యక్షుడు బోదాస్ రమేష్, దంతూరు సంఘం అధ్యక్షుడు బోదాసు పెద్ద ఈదయ్యతో పాటు బోదాస్ వెంకటేశం, బోదాస్ లక్ష్మీనారాయణ, బోదాస్ బాలరాజ్‌లను పోచంపల్లి మండలంలో పోలీసులు అడ్డుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వడ్డెర కార్మికులకు తగిన గుర్తింపు, హక్కుల సాధన కోసం తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. అరెస్టులతో వెనుకడుగు వేయబోమని స్పష్టం చేశారు.




# చిట్యాల మండల కేంద్రాన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి.. చికలంమెట్ల అశోక్

**చిట్యాల మార్చి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

2011 జనాభా లెక్కల ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేసేందుకు కేంద్రప్రభుత్వం సిద్ధమవుతుండడంతో నల్గొండ జిల్లా చిట్యాల మండల కేంద్రం జాతీయ రహదారి 65 పై అందరికి అందుబాటులో ఉన్నది కాబట్టి తక్షణమే చిట్యాల మండల కేంద్రాన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా నాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, చికిలంమెట్ల అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత 25 ఏళ్ల క్రితమే చిట్యాల మండల కేంద్రాన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం, అధికారుల దృష్టికి తీసుకుపోవడం, వార్తాపత్రిక ద్వారా గత ప్రభుత్వాల దృష్టికి కూడా తీసుకెళ్లి డిమాండ్ చేయడం కూడా జరిగింది. అత్యంత వెనుకబడ్డ ఈ మండల కేంద్రం మరి ఎంతో అభివృద్ధి జరిగే అవకాశం ఉన్నది కాబట్టి అధికారులు ప్రభుత్వం స్పందించి వెంటనే ఈ చిట్యాల మండల కేంద్రాన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి లేనట్లయితే ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.

# హెల్మెట్టే ప్రాణ రక్షణ కవచం : ఎస్సై ఉపేందర్ రెడ్డి

### – ఎల్లంబావిలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు

చౌటుప్పల్, మార్చి 24 ( ప్రజా జ్యోతి ): ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్సై ఎస్. ఉపేందర్ రెడ్డి వాహనదారులకు సూచించారు. ఎల్లంబావిలో మంగళవారం నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వాహనం నడిపే సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యమే ప్రాణనష్టానికి దారితీస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా యువత హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల ప్రమాదాల తీవ్రత



పెరుగుతోందన్నారు. తలకు తగిలే గాయాల నుంచి రక్షణ కల్పించేది హెల్మెట్ మాత్రమేనని పేర్కొన్నారు.
పోలీసుల భయం కోసం కాదు, సొంత భద్రత కోసం హెల్మెట్ ధరించాలని సూచించారు. వేగ నియంత్రణ, మద్యం సేవించి డ్రైవింగ్‌కు దూరంగా ఉండడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తప్పనిసరి అన్నారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, నియమాలు పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని స్పష్టం చేశారు.

# ఖర్మ కాండ భవన్ కొరకు స్థల పరిశీలన

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 24(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపం లో పేద ఆర్యవైశ్యులు మరణిస్తే వారి ఖర్మ కాండల కొరకు మంగళ వారం జిల్లా ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాసు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మిత్రులు స్థల కొనుగోలు కొరకు పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్య వైశ్య మిత్రులు మాట్లాడుతూ అగ్ర కుల ఆర్యవైశ్యులలో కూడా ఎంతో మంది పేద ఆర్యవైశ్యులు ఉన్నారని,సొంత ఇండ్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ జీవనాన్ని కొనసాగుతున్నారని తెలిపారు. కుటుంబ సభ్యులలో ఎవరైనా మరణిస్తే అద్దె యజమానులు దహన సంస్కారాలకు అంగీకరించక పోవడంతో ఎన్నో ఇబ్బందులకు గురైతున్నారని,వారి కొరకు కర్మకాండ భవన్ నిర్మించినట్లు ఐతే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఆధ్యాత్మిక, సమాజ సేవ,దాన ధర్మాల్లో ముందు ఉండే ఆర్యవైశ్యులు పేద ఆర్య వైశ్యుల కొరకు నిర్మించే ఈ భవన్ కు ఆర్ధికంగా ఉన్న ఆర్య వైశ్యులు



సహరించాలని తెలిపారు.స్థలం పరిశీలించిన వారిలో ఆర్య వైశ్య నాయకులు రాచకొండ శ్రీనివాస్ కలకోట లక్ష్మయ్య ,బెలిదే శ్రీనివాసు బిక్కుమల్ల కృష్ణ, వెంపటి శబరినాథ్ వంగవీటి రమేష్, బచ్చు పురుషోత్తం, సోమా ప్రవీణ్ కుమార్,శ్రీరంగం రాము,యమా సంతోష్,మంచాల చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం తెలుగు పద్య నాటకాలను ప్రోత్సహించాలి

### తెలుగు నాటక సమాజాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

**పెన్ పహాడ్ మండలం మార్చి 24 (ప్రజా జ్యోతి):**





ప్రభుత్వం తెలుగు పద్య నాటకాలను ప్రోత్సహించాలని నాటక సమాజాల సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు.గిలకత్తుల పుల్లయ్య. గుండు వెంకటేశ్వర్లు కోరారు.సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం పొట్లపాడు గ్రామంలో సోమవారం రాత్రి శ్రీ సీతారామాంజనేయ స్వామి కళాకారులచే శ్రీ .తడకమళ్ళ రామచంద్రరావు రచించిన “దమయంతి స్వయంవరం” నాటకమును ప్రదర్శించిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలుగు పద్య నాటకాలు అంతరించిపోకుండా నేటి కాలపు యువతీ యువకులను ప్రోత్సహించి. అట్టి కళలకు జీవం పోసే విధంగా పాలకులు తోడ్పడాలని వారు కోరారు.అంతరించిపోతున్న కళలను మళ్లీ ముందుకు తీసుకురావాలనే సంకల్పంతో ఆనాటి సీనియర్ కళాకారులు నేటి యువతీ యువకులను. బాల బాలికలను ప్రోత్సహిస్తూ చాలా రోజులు కష్టించి .ఇలాంటి పద్య నాటకాలు నేర్పించి ప్రదర్శిస్తున్నట్లు వారు తెలిపారు. దీనికి తోడుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుకూడా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కళాకారులను ప్రోత్సహిస్తూ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటక సమాజాల సమైక్య మాజీ జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి శ్రీనివాస్.దమయంతి స్వయంవరం నాటకం సంగీత దర్శకుడు బాసంపల్లి యాదగిరి. జిల్లా బాల భవన్ సూపరిండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి. దమయంతి స్వయంవరం నాటకంలో నటించిన పాత్రధారులు ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న. సీనియర్ జర్నలిస్టు ధనియాకుల వెంకటేశ్వర్లు. చల్లా సత్యనారాయణ రెడ్డి. బెల్లంకొండ యాదగిరి. బాసంపల్లి జగదీష్.ఏలే నారాయణ. ధనియాకుల సత్యనారాయణ.రాగి భాస్కరాచారి . దాచేపల్లి లక్ష్మి. కందిమల్ల నాగలక్ష్మి. గుత్తికొండ సుదర్శన్ రెడ్డి. నారాయణ సత్యనారాయణ రెడ్డి. ప్రభాకర్ రెడ్డి. పద్మావతి. రఘునాథమ్మ. గోధుమల ఈశ్వరమ్మ . చల్లా సంచాక్షరి. చెరుకు కృష్ణయ్య.చల్లా ప్రసీద.నెమ్మని సాంబయ్య.గురులింగాచారి.నరసింహాచారి. ప్రేక్షకులు పాల్గొన్నారు.

# సకాలంలో పరిశ్రమలకు అనుమతులు ఇవ్వాలి

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సకాలంలో అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లో డీఐపీసీ,టీఎస్ ఐపాస్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కొత్తపరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తులను పరిశీలించి సింగల్ విండో ద్వారా అనుమతులు మంజూరు చేయాలన్నారు.జిల్లాలో 36 పరిశ్రమలకు గాను 63 అప్రూవల్స్ వివిధ శాఖల ద్వారా వచ్చాయని,వాటిని అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు నిబంధనల మేరకు ఆమోదించాలని సూచించారు.ఎస్సీ,ఎస్టీ సంబంధించిన టీప్రైడ్ పథకం కింద 82 యూనిట్లు మంజూరు చేస్తూ తీర్మానించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ నరసింహ,పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ టి.సీతారాం,కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ బి.యాదగిరి,డిపిఓ కె.యాదగిరి,ఎస్సీ డెవలప్మెంట్ అధికారి దయానంద రాణి,ఎస్టీ డెవలప్మెంట్ అధికారి కె.శంకర్,ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలు భద్రతా నిబంధనలు సక్రమంగా పాటించాలి

జిల్లాలో ఉన్న పరిశ్రమలు భద్రతా నిబంధనలు సక్రమంగా పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లో వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పరిశ్రమలు తమ పరిశ్రమలలోని యంత్రాల సేఫ్టీ క్రమం తప్పకుండా పాటించాల్సిందిగా ఆదేశించారు.తమ వద్ద పని చేసే కార్మికుల భద్రతకు అగ్ర ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా ఆదేశించారు.అన్ని పరిశ్రమలు అధికారులతో కలిసి, తమ కార్మికుల, ప్రజల భద్రతకు ఎలాంటి భంగం కలుగకుండా పని చేయాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ కె. నరసింహా మాట్లాడుతూ పరిశ్రమలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.తమ పరిశ్రమలో నడిచే భారీ వాహనాల డ్రైవర్లకు సేఫ్టీ ట్రైనింగ్ ఇవ్వవలసిందిగా ఆదేశించారు.



# దేశముఖి కబడ్డీ జట్టు ఆపదలో సాయం



భూదాన్ పోచంపల్లి, మార్చి 24 (ప్రజాజ్యోతి)

మండలంలోని దేశముఖి గ్రామ కబడ్డీ జట్టు అసెంబ్లీ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా మార్చి 22న నిర్వహించిన కార్యక్రమంలో జట్టుకు షీల్డ్‌తో పాటు రూ. 50,000 నగదు బహుమతి అందజేశారు. అదే సమయంలో గ్రామానికి చెందిన చింతపట్ల శివకు హార్ట్ ఆపరేషన్ నేపథ్యంలో జట్టు తరపున రూ. 5,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు గుండ్ల రాజు యాదవ్, జట్టు కెప్టెన్ కే. మహేష్, రాసాల శ్రీకాంత్, తోటకూరి మధు, సోను, మేకల సాయి, జగన్మోహన్ రెడ్డి, బుచ్చయ్య, పదో వార్డు సభ్యుడు ఇరుగు రాములు తదితరులు పాల్గొన్నారు.

# అనసూయకు అండగా ఎమ్మెల్యే రూ.2.50 లక్షల వైద్య సహాయం



**భూదాన్ పోచంపల్లి, మార్చి 24 (ప్రజాజ్యోతి):**

మండలంలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన అనసూయకు వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రూ. 2.50 లక్షల ఎల్.ఓ.సి అందజేశారు. ఈ సహాయం నర్సింహా కుటుంబానికి పెద్ద ఊరటనిచ్చింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పక్కిరు లత నర్సిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ పక్కిరు మల్లారెడ్డి, గట్టు రాంరెడ్డి, మన్నే ప్రభాకర్ రెడ్డి, ఏలూరు బాల్ రెడ్డి, 4వ వార్డు సభ్యుడు కాసుల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఫలితాలలొ బి. ఎస్. రెడ్డి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

దామరచర్ల, మార్చి 24,( ప్రజాజ్యోతి ): 2026-27 సంవత్సరమునకు ఐదోతరగతి గురుకుల ప్రవేశాల కోసం నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్షలలో దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన బి. ఎస్. రెడ్డి స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచరాని, ప్రవేశ పరీక్షకు హాజరైన 22 మంధి విద్యార్థులు సీట్లు సాధించారని పాఠశాల డైరెక్టర్ బుసిరెడ్డి గోవింద రెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి సర్వేల్, చౌటుప్పల్, రామన్నపేట, నాగార్జున సాగర్, గంధంవారిగూడెం పాఠశాలలొ సీట్లు సాధించిన విద్యార్థిని విద్యార్థిలు రామావత్ శ్రీరామ్ , కర్న హారిక, మల్లిరెడ్డి సద్వితా రెడ్డి, రామావత్ బద్రీనాథ్, కొడావత్ లొహిథ లను ప్రత్యేకంగా అభినందించారు.



# కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 15వ వర్ధంతిని జయప్రదం చేయండి




## సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 24 (ప్రజాజ్యోతి):స్వతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాటయోధులు మాజీ ఎంపీ కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 15వ వర్ధంతిని జయప్రదం చేయాలని పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవనంలో రేగటి లింగయ్య అధ్యక్షతన జరిగిన పట్టణ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నిజాం రజాకార్ల పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చూరికైనా పాత్ర పోషించారు అని అన్నారు.ఈ పోరాట సమయంలోనే ఆయనను అరెస్టు చేసి 5 సంవత్సరాలు పైగా జైల్లో ఉంచారు నల్లగొండ,చెంచల్ గూడ,ఔరంగాబాద్ వంటి జైల్లో ఆయన శిక్ష అనుభవించారని అన్నారు.ఆయన జైల్లో ఉన్నప్పుడే ఖైదీల హక్కుల కోసం సమ్మెలు నిర్వహించి వాటికి నాయకత్వం వహించారు అని అన్నారు.ధర్మ బిక్షం శాసనసభ్యునిగా వరుసగా 1952,1957,1962 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీగా ఎన్నికయ్యారు.పార్లమెంటు సభ్యునిగా రెండు పర్యాయాలు నల్లగొండ నుండి ఎన్నికై చరిత్ర సృష్టించారని కొనియాడారు.ఆయన జీవితం అంతా అణగారిన వర్గాల కోసం కార్మికుల సంక్షేమం కోసం అంకితం చేశారని తెలిపారు ధర్మ బిక్షం 2011లో మార్చి 26న చనిపోయి నేటికీ 15 సంవత్సరాలు అవుతుందని ఆయన వర్ధంతిని సూర్యాపేటల జిల్లా కేంద్రంలో ధర్మ బిక్షం చౌక్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆయన విగ్రహం దగ్గర ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్,పెంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కీతవారిగూడెం పంచాయతీలో నిధుల గోలమాల్

## తీర్మానాల్లో మార్పులు చేసి లక్షల్లో అక్రమ డ్రా చేశారన్న ఉప సర్పంచ్ ఆరోపణలు

## సోషల్ మీడియాలో వైరల్ -- గ్రామంలో తీవ్ర చర్చ

**గరిడేపల్లి,మార్చి 24(ప్రజా జ్యోతి):**

గ్రామ పంచాయతీ నిధుల వినియోగంపై ఆరోపణలు వెలుగులోకి వచ్చిన ఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామా భివృద్ధి కోసం కేటాయించిన నిధులను అక్రమంగా మార్పులు చేసి డ్రా చేశారని ఉప సర్పంచ్ చిత్తలూరి వీరస్వామి ఆరోపణలు చేయడంతో గ్రామంలో కలకలం రేగింది.ఆయన తెలిపిన వివరాల ప్రకారం,మొదటగా రూ. 3 లక్షలుగా తీర్మానంలో నమోదు చేసి, సంతకాలు తీసుకున్న అనంతరం అదే మొత్తాన్ని రూ. 7,99,500లకు పెంచి డ్రా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా మరో సందర్భంలో రూ. 3,73,912గా నమోదు చేసిన తీర్మానాన్ని రూ. 4,61,912కు మార్చి నిధులు తీసుకున్నారని పేర్కొన్నారు.ఈ విధంగా 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామాభివృద్ధి పనులకు వినియోగించాల్సిన సమయంలో, పనులు చేయకుండా కాగితాలపైనే పనులు చూపిస్తూ నిధులను దుర్వినియోగం చేశారని ఆయన ఆరోపించారు.గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు కలిసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ,ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,అక్రమంగా డ్రా చేసిన నిధులను తిరిగి రికవరీ చేయాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.ఈ ఆరోపణలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతూ ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.

### పంచాయతీ కార్యదర్శి వివరణ:

పంచాయతీ కార్యదర్శి జానకి ఈ విషయంపై వివరణ ఇస్తూ, గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం కాలేదని స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలపై విచారణ చేయడానికి ఎంపీవో ఇబ్రహీం ఉన్నతాధికారులతో కలిసి గ్రామానికి వచ్చినప్పటికీ,ఉప సర్పంచ్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అందుబాటులో లేకపోవడం బాధాకరమని ఆమె పేర్కొన్నారు. మహిళా ఉద్యోగి అయిన తనను కావాలనే ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె ఆరోపించారు.అలాగే,గతంలో చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇప్పటికే అప్పటి బాధ్యులకే చెల్లించబడ్డాయని,ఆ బిల్లులపై సర్పంచ్,వైస్ సర్పంచ్ సంతకాలు ఉన్నాయని తెలిపారు.గ్రామ సర్పంచ్ ఒక్క రూపాయి కూడా అవినీతికి పాల్పడలేదని ఆమె స్పష్టం చేశారు.అయితే,గత బిల్లులపై సంతకాలు చేసిన వైస్ సర్పంచ్ ఇప్పుడు తాను సంతకం చేయలేదని చెబుతూ అనవసర వివాదాలు సృష్టిస్తున్నారని కార్యదర్శి జానకి ఆవేదన వ్యక్తం చేశారు.



# శ్రీరామనవమి కి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయండి

– కమిషనర్ ను కోరిన బిజెపి జిల్లా అధ్యక్షుడు



**మిర్యాలగూడ, మార్చి 24,( ప్రజాజ్యోతి ):**

ఈనెల 27న జరిగే శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని ఉన్న అన్నిహిందూ దేవాలయాల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మంగళవారం మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. విద్యుత్ అలంకరణ చేసి, మంచినీటి వసతి, మరియు టెంట్లు, పరిశుభ్రత అన్ని రకాల ఏర్పాట్లను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాదినేని శ్రీనివాసరావు, బంటు సైదులు, రేపాల పురుషోత్తం రెడ్డి,సజ్జల నాగిరెడ్డి,తుమ్మలపల్లి హనుమంత రెడ్డి, బండారు ప్రసాద్, కౌన్సిలర్ నాగరాజు,పెద్ద బోయిన వెంకటరమణ, కొంగర వెంకటరమణ, మూల రాజిరెడ్డి, గుండ్లపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రైతుల మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**భూదాన్ పోచంపల్లి, మార్చి 24 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అమరవీరుల భవనంలో జిల్లాలో జరిగే 3వ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ప్రధాన అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ, ఏప్రిల్ 6-7న జరిగే రెండు రోజుల మహాసభల్లో సాగునీరు, తాగునీరు, భూ నిర్వాసితుల సమస్యలు, జిల్లాలోని 17 మండలాల రైతు సమస్యలపై చర్చలు జరుగుతాయని తెలిపారు. మొదటి రోజు మూసి కాలుష్యం ప్రభావం మరియు సాగునీటి సమస్యలపై సెమినార్ జరుగుతుందని, రెండవ రోజు 400 మంది రైతు ప్రతినిధులతో మహాసభలు నిర్వహించనున్నట్లు వివరించారు. బస్వాపురం, పిల్లాయపల్లి, ధర్మారెడ్డి పల్లి, అసిఫ్ నహర్, బునాదిగాని కాలువల ద్వారా సాగునీరు సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ




రూపొందించబడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ, కోట రామచంద్రారెడ్డి, సిఐటియు పట్టణ కన్వీనర్ మంచాల మధు, నాయకులు బుగ్గ లక్ష్మయ్య, ఉప్ప నూతుల యాదగిరి చుక్క రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రకంపనలు రేపుతున్న డిలిమిటేషన్

## మళ్లీ తెరపైకి ప్రత్యేక జిల్లాల ఏర్పాటు మళ్లీ హాట్ టాపిక్ గా మిర్యాలగూడ జిల్లా

**మిర్యాలగూడ, మార్చి 24,( ప్రజాజ్యోతి ):**

నియోజకవర్గాల పెంపు పునర్విభజన అంటూ కేంద్ర ప్రభుత్వం నుండి సూచాయగా ప్రకటనలు వస్తున్న నేపథ్యంలో తిరిగి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రత్యేక జిల్లాల నియోజకవర్గాల ఏర్పాటు పై ప్రకంపనలు మొదలయ్యాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో భవిష్యత్ డెలిమిటేషన్ నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెరుగుదలపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఈ జిల్లాలో సుమారు 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా, జనాభా పెరుగుదల, భౌగోళిక విస్తీర్ణం, పట్టణీకరణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే ఈ సంఖ్య 14 నుంచి 15 వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ప్రత్యేకంగా మిర్యాలగూడ, నల్గొండ, మునుగోడు ప్రాంతాల్లో జనాభా అధికంగా ఉండటం, పట్టణ విస్తరణ వేగంగా జరగడం వల్ల కొత్త నియోజకవర్గాల ఏర్పాటుకు అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. మిర్యాలగూడలో పట్టణ-గ్రామీణ విభజన ఆధారంగా రెండు స్థానాలుగా విభజించే అవకాశముండగానల్గొండ నియోజకవర్గం విస్తీర్ణం దృష్ట్యా అదనంగా ఒక సీటు ఏర్పడే అవకాశం ఉంది. అలాగే మునుగోడు--చౌటుప్పల్ పరిసర ప్రాంతాలు హైదరాబాద్ ప్రభావంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నందున అక్కడ కూడా కొత్త నియోజకవర్గం ఏర్పాటుకు అనుకూల పరిస్థితులు ఉన్నట్లు భావిస్తున్నారు. ఇక దేవరకొండ వంటి విస్తారమైన గిరిజన నియోజకవర్గంలో భౌగోళిక పరిమాణం ఎక్కువగా ఉండటంతో, భవిష్యత్‌లో మరో ఎస్టీ రిజర్వ్ సీటు సృష్టించే అవకాశాన్ని కూడా నిపుణులు సూచిస్తున్నారు. అలాగే హుజూర్‌నగర్, కోదాడ బెల్ట్‌లో జనాభా సాంద్రతను బట్టి స్వల్ప మార్పులు లేదా సరిహద్దు సవరణలు జరిగే అవకాశం ఉంది.

మొత్తంగా చూస్తే, ఉమ్మడి నల్గొండ జిల్లాలో కనీసం 2 నుంచి 3 అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉండగా, ఈ మార్పులు ప్రాంతీయ రాజకీయసమీకరణాలను ప్రభావితం చేయడమే కాకుండా కొత్త నాయకత్వానికి అవకాశాలను కూడా తీసుకురానున్నాయి. జనాభా, ప్రాంతీయ సమతౌల్యం, పరిపాలనా సౌలభ్యం వంటి అంశాల ఆధారంగా తుది నిర్ణయం తీసుకోబడనుంది.

ఎప్పుడూ చర్చలోనే మిర్యాలగూడ నియోజకవర్గం డెలిమిటేషన్‌తో మళ్లీ ఫోకస్

### మళ్లీ హాట్ టాపిక్‌గా మిర్యాలగూడ :-

ఉమ్మడి నల్గొండ జిల్లాలో భవిష్యత్‌లో జరగబోయే డెలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం విభజనకు అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం మిర్యాలగూడ నియోజకవర్గంలో పట్టణంతో పాటు విస్తారమైన గ్రామీణ ప్రాంతాలు ఉండటంతో, జనాభా మరియు భౌగోళిక విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతాన్ని రెండు భాగాలుగా విభజించే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో మిర్యాలగూడ పట్టణం మరియు పరిసర అర్బన్ ప్రాంతాలను కలిపి ఒక ప్రత్యేక అర్బన్ నియోజకవర్గంగా, అలాగే దామరచర్ల మరియు సమీప గ్రామీణ మండలాలను కలిపి మరో కొత్త రూరల్ నియోజకవర్గంగా రూపుదిద్దుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ విభజన




జరిగితే పట్టణ ప్రాంతంలో అభివృద్ధి, ఉద్యోగాలు, మౌలిక వసతులు ప్రధాన అంశాలుగా మారగా, గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయం, నీటిపారుదల, స్థానిక సామాజిక సమీకరణాలు కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే, మిర్యాలగూడ నియోజకవర్గ విభజన వల్ల ప్రాంతీయ రాజకీయ సమీకరణాల్లో మార్పులు చోటు చేసుకోవడంతో పాటు కొత్త నాయకత్వానికి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉంది.

# మఠంపల్లి మండల కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం ఐదో మహాసభ

మఠంపల్లి మార్చి 24 (ప్రజా జ్యోతి)

మఠంపల్లి మండల కేంద్రంలో విఆర్ఎల్ ఫంక్షన్ హాల్ లో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఐదో మహాసభ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి సభకు ముఖ్య అతిథులుగా సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్ రావు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చందమళ్ళ సుధాకర్,హైకోర్టు అడ్వకేట్ రాష్ట్ర లీగల్ సెల్ కరుణాకర్ రెడ్డి,హాజమ్మ రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్, వంగవీటి శ్రీనివాసరావు యాదాద్రి జోన్ ఇంచార్జ్,నెమ్మది వెంకటేశ్వర్లు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ,సాత్విక రెడ్డి మహిళా కన్వీనర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది సామాన్యుడికి వజ్రాయుధం లాంటిదనీ ఆ చట్టాన్ని అందరూ ఉపయోగించుకొని తమ హక్కులను పొందాలని సమాచార హక్కు సొసైటీ సభ్యులపై తప్పుడు కేసులు పెడితే ఊరుకునేది లేదు అని. ప్రశ్నించడం మా బాధ్యత అవినీతిని అరికట్టడమే మా ధ్యేయం ఇలాంటి మహాసభలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. ఇట్టి సభలో తెలంగాణ రాష్ట్ర జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, సొసైటీ ఆర్గనైజేషన్ నెంబర్స్ స్థానిక నాయకులు గ్రామ సర్పంచ్ వీరలక్ష్మి పాపయ్య,మాజీ సర్పంచ్ మన్యం శ్రీనివాస్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మహిళా సభ్యురాలు తుపాకుల ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



# రామయ్య కళ్యాణానికి ముస్తాబైన హనుమయ్య,

భద్రాచలం ముఖద్వారంగా ఉన్న శ్రీ అభయాంజనేయస్వామివారివిగ్రహానికి రంగులు వేయించిన దాతలు. శ్రీ అభయాంజనేయ స్వామి పార్క్ నందుఉన్నశ్రీఅభయాంజనేయ స్వామి వారి విగ్రహానికి అరవై వేల రూపాయలవిలువకలిగిననాణ్యమైనరంగులన ుదాతలుయడ్లపల్లి. ఆంజనేయలు,శ్రీమతిగం గాలక్ష్మి ,కుమారులుయడ్లపల్లి. రావ ూరావు,కీ. శే. యడ్లపల్లి. వ ెంకటేశ్వర్లరావు(పెద్దకాపు),అనపూర్ణప ్యదంపతులజ్ఞాపకార్థంరంగులువేయిం చటంజరిగింది. ఈసందర్భంగా గ్రీన్ భద్రాద్రిసభ్యులు,లయన్స్ క్లబ్ సభ్యులు హాజరై సీతారాములు నడయాడినపవిత్రభద్రాద్రికివిచ్చేయు భక్తులకు,భద్రాద్రి ముఖద్వారం నందే ఆకర్షణీయమైన అభయాంజనేయ స్వామి ఆహ్వానం పలుకుతున్నట్లు ఉన్న విగ్రహానికిరంగులువేయించటం వలన ఆకర్షణీయంగా ఉండటమే కాకమరింతఆధ్యాత్మికతపెంపొ ందుతుందని,ఇంతచక్కటికా ర్యక్రమాలనికిసహకరించినదాతలనుదుశ్శలువతోఘణంగాసత్కరిం చి,ధన్యవాదాలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్అధ్యక్షులుకమలారాజ శేఖర్,సెక్రటరీ సిద్దారెడ్డి,గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు చిట్టే లలిత,ఫాస్ట్ ప్రెసిడెంట్స్ గోళ్ళ భూపతిరావు,భోణాలనాగసూ ర్యనారాయణ,కామిశెట్టికృష్ణార్జునరావు,బెల్లంకొండ రాంబాబు,అకిశెట్టి ఉమా శంకర్ నాయుడు,లాయర్ తిరుమల రావు,తంగేటి కృష్ణ, ఉప్పాడ రాం ప్రసాద్ రెడ్డి,నర్సింహాచారి,టి. నారాయణఅధ్యక్షులు,ఇండస్ట్రీయల్ ఏరియా, శ్రీమతి కుమారి,గౌతమ్, శ్రీదేవి, కృష్ణ వేణి,వాణి,గాయత్రి, కావ్యా తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే ఇసుక రీచ్ ని ప్రారంభించాలి.

### సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి. నర్సారెడ్డి,

ఆరేళ్లుగా భద్రాచలం పట్టణంలో ఇసుక రీచ్ లేకపోవడంతో పనులు దొరకక భవన నిర్మాణ కార్మికులు వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడి నదని జిల్లామంత్రులుభద్రాచలంఅధికారులు స్పందించి వెంటనే భద్రాచలం కేంద్రంగా ఇసుక రీచ్ ని ప్రారంభించి మన ఇసుక మన వాహనం ద్వారా పట్టణ ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలనిసిపిఐ ఎంజిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలోసంతకాల సేకరణ ప్రారంభించాలన్ననినాదంతో భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన సభలోఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ ఇసుక కొరతతో భద్రాచలం పట్టణంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలన్న పేదవాడికి మోయలేని భారంగా మారిశీ దని అన్నారు. ప్రభుత్వశీ చేపట్టిన పనులకు కూడా ఇసుక దొరకని పరిస్థితి ఏర్పడిన భద్రాచలం ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని నర్సారెడ్డి అన్నారు. ఓ పక్క చర్ల వెంకటాపురం నుండి వచ్చే ఇసుక లారీలతో భద్రాచలం పట్టణంలోని ప్రధాన రహదా రూలన్ని ధ్వంసం అయిపోతు న్నాయని పట్టణ ప్రజలకు మాత్రం ఇసుక అందని ద్రాక్షలా మిగిలిపోతుందని నరసారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం పట్టణానికి ఆరు సంవత్సరాలుగా ఇసుక రీచ్ రాకపోవటానికి గల కారణాలు ప్రజలకు ప్రజాప్రతినిధులు వివరించాలని డిమాండ్ చేశారు.

# హతసాక్షి పాస్టర్ ప్రవీణ్ పగడాల ప్రధమ వర్ధంతి

### తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

### బిషప్ దుర్గం ప్రభాకర్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 24 (ప్రజాజ్యోతి):సూర్యాపేట రూరల్ మండల కేంద్రం తాళ్లకంపహాడ్ గ్రామం లో గ్రేస్ సీయోను చర్చి నందు స్థానిక పాస్టర్ మరియు మండల అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రీస్తోఫర్ ఆధ్వర్యంలో హతసాక్షి పాస్టర్ ప్రవీణ్ పగడాల ప్రధమ వర్ధంతి సందర్భంగా కొవ్వతులతో నివాళులు అర్పించి కుటుంబ ఆధరణకొరకు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా తెలంగాణ క్రిస్టియన్ రాష్ట్ర వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్,సువార్త ఫుల్ గాస్పల్ చర్చ్ ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రల కో –ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ హతసాక్షి పాస్టర్ ప్రవీణ్ పగడాల గొప్ప క్రైస్తవ వక్త, నిగర్వి, స్నేహాశిలి, మృదు స్వభావి, నిరుద్యోగ యువతకు ఆదర్శ ప్రాయుడు అతని సేవలు మరువలేనివనీ, వారు బౌతికంగా మా మధ్యలో లేకపోయినా యావత్ భారతదేశం క్రైస్తవ లోకానికి వారి మరణం తీరనిలోటని, వారు చిందించిన రక్తం శత్రువులను సహితం కలిసివేశిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ చింత మనిషే, జిల్లా నాయకులు ఉటుకూరి రాజు,సూర్యాపేట గౌరవ సలహాదారులు రెవ. బొక్క ఏలీయా రాజు,సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, తుంగతుర్తి నియోజకవర్గం సీనియర్ నాయకులు సి. హెచ్. కిరణ్ కుమార్, రెవ. పంది మార్క్,యం. రూబెన్, పి. వి. బోయాజ్, కె. లాజర్,యం. క్రిస్టోఫర్,పిట్టల సామెల్,శ్యాగ యాకోబు,మిద్దె హెబ్రోన్ రాజు,బి. సైమన్, డి. రాజు,భాస్కర్,ఆర్. ప్రేమ్ సాగర్, బాలరాజు,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలి

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 24(ప్రజాజ్యోతి):క్షయ వ్యాధిని జిల్లా నుంచి పూర్తిగా నిర్మూలించి టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో క్షయ వ్యాధి నిర్మూలనపై గాంధీ పార్క్ నుండి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు



చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ,సామాజిక వ్యాప్తి జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తిస్థాయి నిర్ధారణ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్నీ పరికరాలు,పూర్తి స్థాయి చికిత్స తగిన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూ. 20 లక్షల వ్యయంతో మొబైల్ ఎక్స్ రే మిషన్ కొనుగోలు చేసి వాటి ద్వారా జనవరి 2025 నుండి జిల్లా వ్యాప్తంగా 52901 మందికి టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. వీరిలో 1741 మందికి రోగ నిర్ధారణ కాగా 1356 మందికి చికిత్స పూర్తి అయిందని, ప్రస్తుతం 385మందికి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. 21 గ్రామ పంచాయితీలను టీబీ ముక్తి గ్రామ పంచాయితీలుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో కొత్త కేసులు నమోదవకుండా 21 నుండి 100 టిబి ముక్తి జిపిలుగా, టిబి ముక్తి మండలాలుగా





తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు టిబి వారియర్లుగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో అవగాహన, అనుమానితులకు పరీక్షలు నిర్వహించి లక్ష్య సాధన చేరిన పిహెచ్సీలకు రూ. లక్ష ప్రోత్సాహకాన్ని, జిల్లాలోని మూడు టీబీ యూనిట్ల అభివృద్ధి కొరకై రూ. 3లక్షల చొప్పున కలెక్టర్ ప్రకటించారు. అనంతరం టిబి ముక్తి జీపీలుగా తీర్చిదిద్దిన సర్పంచులను, గ్రామ కార్యదర్శులను, వైద్య సిబ్బందిని ప్రశంసపత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ,ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసిద్,డాక్టర్ నాజియా తబస్సుమ్,హెచ్వోడిలు డాక్టర్ గురురాజు,డాక్టర్ ఈశ్వరమ్మ,డాక్టర్ శ్రీకాంత్ భట్,డాక్టర్ జనార్ధన్,పల్మనాలజిస్ట్ డాక్టర్ వెంకట పాపిరెడ్డి,డిప్యూటీ డిఎంహెచ్ఓలు డాక్టర్ జి. చంద్రశేఖర్,డాక్టర్ మాధవ్ కుమార్,ఆర్డిఓ వేణుమాధవ్,వైద్యాధికారులు,వైద్య సిబ్బంది,ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.